ఆలస్యం ఎక్స్‌ప్రెస్

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 328 ఎడిటర్: కొట్లపల్లి ఫాజియా పేజీలు : 8, వెల రూ. 1, / ఆదివారం - 29 - నవంబర్ - 2026

RTI EXPRESS
Right to News

విలేకరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం వారి అనుమతులు కలిగిన RTI EXPRESS దినపత్రికకు

విలేకరులు కావలెను

ఆంధ్ర ప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలలోని

అన్ని జిల్లాలు, మండలాలు, పట్టణాలు, గ్రామాల నుండి

కేంద్ర ప్రభుత్వం అనుమతులు కలవు

- జర్నలిజంపై అసక్తి ఉండాలి
- సోషల్ మీడియా & వార్తలపై అవగాహన ఉండాలి
- అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
- గుర్తింపు కార్డు & ప్రెస్ ఐడి అందజేయబడును
- శిక్షణ ఇవ్వబడును
- నిబద్ధత గల వారికి మంచి అవకాశాలు

కేంద్ర ప్రభుత్వం వారి అనుమతులు కలిగిన దినపత్రిక

PRESS

సంప్రదించండి
76688 86666
rtiexpress0@gmail.com

మా హామీ
★ నిజానికే మా ప్రాధాన్యం ★ నిదనమైన వార్తలే మా లక్ష్యం ★ ప్రజల హక్కుల కోసం మా కలం

ప్రజల హక్కు... మా లక్ష్యం • నిజం మా బలం



2లో

మహిళలకు ప్రాతినిధ్యం కల్పించినప్పుడే నిజమైన సాధికారత సాధ్యం: వంగలపూడి అనిత

- మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఏపీ హోంమంత్రి అనిత కీలక వ్యాఖ్యలు
- చట్టసభల్లో మహిళలకు ప్రాధాన్యం దక్కాలని వ్యాఖ్య



2లో

అధికారాన్ని శాశ్వతంగా చేతుల్లోకి తీసుకునేందుకే.. మోదీ సర్కార్‌పై ఖర్గే నిప్పులు

డీలిమిటేషన్ బిల్లు ప్రజాస్వామ్యానికి పెను ముప్పు అన్న మల్లికార్జున ఖర్గే

తెలంగాణ విద్యుత్తు రంగ అభివృద్ధికి సహకరించండి

రూ.25,096 కోట్ల అభివృద్ధి డీపీఆర్‌లకు ఆమోదం తెలపాలి

విద్యుత్తు శాఖ మంత్రుల సదస్సులో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



దిల్లీ: తెలంగాణలో పెరుగుతున్న విద్యుత్తు అవసరాలకు అనుగుణంగా విద్యుత్తు ఉత్పత్తి, పంపిణీ వ్యవస్థలను మరింత బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. శుక్రవారం ఆయన దిల్లీలో కేంద్ర విద్యుత్తు, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రాల విద్యుత్తు శాఖ మంత్రుల సదస్సులో పాల్గొని ప్రసంగించారు. "స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, విద్యుత్తు పంపిణీ నష్టాల తగ్గింపు, బకాయిల చెల్లింపు, విద్యుత్తు నిల్వ సామర్థ్యం పెంపు వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. వీటి కోసం ఆర్‌డీఎస్ఎస్ కింద రూ.25,096 కోట్ల విలువైన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)లను ఇప్పటికే పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు సమర్పించాం. వీటికి 60 రోజుల్లో ఆమోదం తెలపాలి. 92 గిగావాట్ అవర్ల విద్యుత్తు నిల్వ సామర్థ్యం కోసం మిగతా 2 లో

రామాయపట్నం బీపీసీఎల్ రిఫైనరీ ఆమోదంపై మంత్రి నారా లోకేశ్ హర్షం

- రామాయపట్నం రిఫైనరీకి బీపీసీఎల్ ఆమోదం.. నారా లోకేశ్ స్పందన
- సుమారు రూ.1.27 లక్షల కోట్ల భారీ అంచనా వ్యయంతో ప్రాజెక్ట్ ఏర్పాటు
- దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లో విస్తృతంగా పెరగనున్న ఉద్యోగావకాశాలు



- వార్షికంగా 9 మిలియన్ మెట్రిక్ టన్నుల క్రూడ్ ఆయిల్ ప్రాసెసింగ్ సామర్థ్యం
- 2032 జూలై నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్న ప్రాజెక్ట్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని రామాయపట్నంలో అత్యాధునిక రిఫైనరీ ఏర్పాటుకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) బోర్డు ఆమోదం తెలపడంపై రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. దేశ ఇంధన భద్రతను బలోపేతం చేయడంతో పాటు రిఫైనింగ్ సామర్థ్యాన్ని విస్తరించడంలో 9 ఎంఎంటీపీఏ సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా దక్షిణ మిగతా 2 లో

దక్షిణాది రాష్ట్రాల చారిత్రక విజయం.. డీలిమిటేషన్ సవరణలపై స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు!

ఏప్రిల్‌లో పెట్టిన రెండు ప్రధాన డిమాండ్లను కేంద్రం లిఖితపూర్వకంగా ఆమోదం

1971 జనాభా ఆధారంగా సీట్ల పెంపుతో దక్షిణాదికి అన్యాయం జరగదని స్పష్టీకరణ

భావోద్వేగాలు పక్కనపెట్టి నిష్పాక్షికంగా బిల్లును చూడాలని స్టాలిన్ పిలుపు

ఈ అవకాశాన్ని కోల్పోతే తీవ్ర నష్టం వాటిల్లుతుందని రాజకీయ పక్షాలకు హెచ్చరిక

ఇది బీజేపీతో పొత్తు కాదని, రాష్ట్ర ప్రయోజనాల కోసమేనన్న డీఎంకే నేతలు



హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నవరించిన నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లులో తమ ప్రధాన డిమాండ్లను చేర్చడం తమిళనాడుతో పాటు ఇతర దక్షిణాది రాష్ట్రాల సాధించిన చారిత్రక విజయమని డీఎంకే అధ్యక్షుడు మిగతా 2 లో



2లో

మోదీ నేతృత్వంలో నిర్ణయాత్మక అడుగు పడబోతోంది.. గత తప్పిదాలు పునరావృతం చేయొద్దు: సీఎం చంద్రబాబు

మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులపై చంద్రబాబు కీలక ట్వీట్

ఏకాభిప్రాయంతో బిల్లులను ఆమోదించాలని పార్టీలకు పిలుపు

రాజమండ్రి కోర్టుకు 222 ఏళ్ల చరిత్ర.. సావనీర్ విడుదల చేసిన చంద్రబాబు

రాజమండ్రి బార్ అసోసియేషన్‌కు 131 ఏళ్ల చరిత్ర

- రాజమండ్రిలో ప్రత్యేక కార్యక్రమం
- హాజరైన సీఎం చంద్రబాబు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు
- ఘనంగా ఉత్సవాలు
- సీఎంతో పాటు న్యాయ వ్యవస్థ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరు



అమరావతి: తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయస్థానం ఏర్పాటై 222 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా, అలాగే రాజమండ్రి బార్ అసోసియేషన్ 131 ఏళ్ల వేడుకలను పురస్కరించుకుని రాజమండ్రిలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ చారిత్రక మైలురాయి వేడుకలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు న్యాయ వ్యవస్థలోని అత్యున్నత ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ వేడుకల్లో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు మిగతా 2 లో

అడ్డంకులన్నీ తొలగిస్తాం.. మా సంకల్పాన్ని ఎవరూ ఆపలేరు

నారీశక్తికి ఇచ్చిన మాటను నెరవేర్చి తీరుతామన్న ప్రధాని మోదీ

- మహిళా కోటాపై ప్రధాని మోదీ
- మహిళా రిజర్వేషన్ల మార్గంలో ఉన్న ప్రతి అడ్డంకిని తొలగిస్తామని స్పష్టీకరణ
- దశాబ్దాలుగా నానుతున్న బిల్లు సాధన కోసం తానూ శ్రమిస్తున్నానని వెల్లడి
- మహిళా సాధికారత విషయంలో తమ సంకల్పాన్ని ఎవరూ ఆపలేరని ప్రకటన
- దేశ మహిళా లోకం ఆశీస్సులు తమ ప్రభుత్వానికే ఉన్నాయని స్పష్టం
- చట్టసభల్లో మహిళల భాగస్వామ్యాన్ని విపక్షాలు అడ్డుకోలేవని హెచ్చరిక



ఢిల్లీ: దేశంలోని నారీశక్తికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి తమ ప్రభుత్వం పూర్తి కట్టుబాటుతో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలులో ఎదురయ్యే ప్రతి అడ్డంకిని తొలగిస్తామని హామీ ఇస్తూ ఆయన శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా కీలక ప్రకటన చేశారు. పార్లమెంట్, రాష్ట్రాల శాసనసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగకుండా ఏ శక్తీ అడ్డుకోలేదని తేల్చిచెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉందని ప్రధాని గుర్తుచేశారు. ఈ హక్కును సాధించడం కోసం నిరంతరం కృషి చేస్తున్న వారిలో తానూ ఒకడినని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఎంతో మంది మహిళలు ఈ అంశాన్ని వ్యక్తిగతంగా తన దృష్టికి తెచ్చారని, లెక్కలేనన్ని ఉత్తరాలు రాసి తమ ఆకాంక్షలను పంచుకున్నారని తెలిపారు. దేశంలోని నారీశక్తి ఆశీస్సులు, సంపూర్ణ మద్దతు తమ ప్రభుత్వానికే ఉన్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మహిళలకు చట్టసభల్లో సముచిత వాటా కల్పించే విషయంలో మిగతా 2 లో



2లో

వైసీపీ, టీడీపీలకు వేర్వేరు న్యాయమా?: భూమా అఖిలప్రియ ధ్వజం

- టీడీపీ శ్రేణులపై దాడులు జరిగితే పోలీసుల చర్యలు శూన్యమని అఖిలప్రియ మండిపాటు
- చాగలమర్రిలో 150 కుటుంబాలు టీడీపీలో చేరుతుంటే వైసీపీ శ్రేణులు దాడి చేశాయని ఆరోపణ
- 24 మందిపై 307 సెక్షన్ కింద కేసు నమోదైనా అరెస్టులు చేయలేదని వెల్లడి

తెలంగాణలో 17 నుంచి 26కు పెరగనున్న ఎంపీ సీట్ల సంఖ్య..

డీలిమిటేషన్ బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

ఎక్స్ వేదికగా కీలక నిర్ణయాన్ని వెల్లడించిన కేటీఆర్

బిల్లుకు అనుకూలంగా ఓటు వేయనున్న బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు

తెలంగాణ లోక్‌సభ స్థానాల సంఖ్య 17 నుంచి 26కు పెరిగే అవకాశం

2051 వరకు రాష్ట్రాల ప్రాతినిధ్య వాటా మారకుండా రక్షణపై హర్షం

డీఎంకే బాటలోనే మద్దతు ప్రకటించిన తెలంగాణ ప్రధాన ప్రతిపక్షం



హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న సవరించిన నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లుకు భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. పార్లమెంట్‌లో ఈ బిల్లుకు అనుకూలంగా తమ పార్టీకి చెందిన ముగ్గురు రాజ్యసభ సభ్యులు ఓటు వేస్తారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాలే పరమావధిగా ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. డీలిమిటేషన్ అంశంపై తమ వైఖరి ఎప్పుడూ స్పష్టంగానే ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. దక్షిణాది మిగతా 2 లో

ఆర్టిఐ ఎక్స్ ప్రెస్
RNI. APTEL/2018/76797
RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com
RTI EXPRESS
తెలుగుదిన/మాసపత్రిక

సంపాదకీయం

ఎర్రజెండా శకం ముగిసిపోయినట్లేనా?

విపత్తుల వాతావ'రణం'

30 ఏళ్లలో 436 తీవ్ర విపత్తులు

78 వేల మందికి పైగా మృతి

120 కోట్ల మందిపై ప్రభావం

రూ.14 లక్షల కోట్లకు పైగా ఆర్థిక నష్టం

క్లైమేట్ రిస్క్ ఇండెక్స్--2027లో వెల్లడి

విపత్తుల వల్ల ప్రపంచంలో అత్యధికంగా ప్రభావితమైన దేశాల్లో భారత్

అమరావతి: ప్రకృతి విపత్తులు భారత్‌పై దాడి చేస్తున్నాయి. భారీ వర్షాలు, వరదలు, తుపాన్లు, వడగాలులు, కరువు వంటి ప్రకృతి విపత్తులు దేశాన్ని తరచూ అతలాకుతలం చేస్తున్నాయి. గడచిన 30 ఏళ్లలో (1996--2025) భారత్‌లో 436 తీవ్ర వాతావరణ విపత్తులు సంభవించాయి. వీటివల్ల 120 కోట్ల మందికి పైగా ప్రజలు ప్రభావితమయ్యారు. 78 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ విపత్తుల వల్ల భారత కరెన్సీలో సుమారు రూ.14 లక్షల కోట్లకు పైగా నష్టపోయినట్టు జర్మనీకి చెందిన పర్యావరణ సంస్థ 'జర్మన్ వాచ్' విడుదల చేసిన క్లైమేట్ రిస్క్ ఇండెక్స్--2027 నివేదిక వెల్లడించింది. ఐక్యరాజ్యసమితి తుర్కియే (టర్కీ)లోని అంటాల్యాలో నిర్వహించిన వాతావరణ మార్పుల సదస్సు 31వ సమావేశం (కాప్--31) సందర్భంగా జర్మన్ వాచ్ ఈ నివేదికను విడుదల చేసింది. 1996 నుంచి 2025 వరకు ప్రపంచవ్యాప్తంగా సంభవించిన తీవ్ర వాతావరణ ఘటనలను విశ్లేషించి ఈ సూచీని రూపొందించింది. ప్రకృతి విపత్తుల కారణంగా సంభవించిన మరణాలు, ప్రభావితమైన ప్రజల సంఖ్య, ఆర్థిక నష్టాలను ప్రధాన ప్రాతిపదికగా తీసుకోవడంతో పాటు ఇంటర్నేషనల్ డిజాస్టర్ డేటాబేస్, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంకు గణాంకాలను ఉపయోగించి నివేదిక రూపొందించినట్టు పేర్కొంది.

టాప్--10లో భారత్

గత మూడు దశాబ్దాల వాతావరణ విపత్తుల ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకున్నప్పుడు అత్యధికంగా నష్టపోయిన దేశాల్లో భారత్ తొలి పది స్థానాల్లో ఒకటిగా నిలిచిందని జపాన్ వాచ్ వెల్లడించింది. 2025 సంవత్సరానికి సంబంధించిన ప్రత్యేక ర్యాంకింగ్‌లో భారత్ 12వ స్థానంలో ఉందని తెలిపింది.

హుద్‌హుద్ నుంచి అంఫాన్ వరకు..

మూడు దశాబ్దాల్లో భారత్ అనేక భారీ ప్రకృతి విపత్తులను ఎదుర్కొందని వెల్లడించింది. 1998లో గుజరాత్ తుపాను, 1999లో ఒడిశా సూపర్ సైక్లోన్, 2013లో ఉత్తరాఖండ్ వరదలు, 2014లో హుద్‌హుద్ తుపాను, 2020లో అంఫాన్ తుపాను తీవ్ర నష్టాన్ని కలిగించాయని పేర్కొంది. ముఖ్యంగా తీర ప్రాంతాలు తుపాన్ల ధాటికి తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపింది.

వ్యవసాయ రంగానికి కోలుకోలేని దెబ్బ

2019లో దేశంలోని 13 రాష్ట్రాల్లో సంభవించిన భారీ వరదలు లక్షలాది మందిని ప్రభావితం చేయడంతో పాటు వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం కలిగించాయని వివరించింది. మరోవైపు 1998, 2002, 2003, 2015 సంవత్సరాల్లో నమోదైన తీవ్ర వడగాలులు, దాదాపు 50 డిగ్రీల సెల్సియస్ వరకు చేరిన ఉష్ణోగ్రతలు అనేక మంది ప్రాణాలను బలిగొన్నాయని తెలిపింది.

జనజీవనం అస్తవ్యస్తం

భారత్‌లో రుతుపవనాల సమయంలో కురిసే భారీ వర్షాలు, వరదలు కొండ చరియలు విరిగిపడటానికి కారణమవుతున్నాయని వెల్లుడించింది. దీంతో ప్రజలు నిరాశ్రయులవుతుండగా, పంటలు, పశుసంపద, ఇళ్లు, రహదారులు దెబ్బతింటున్నాయని పేర్కొంది. తీర ప్రాంతాల్లో తుపాన్లు తీవ్ర విధ్వంసాన్ని సృష్టిస్తున్నాయని తెలిపింది. దేశంలోని భిన్నమైన భౌగోళిక, వాతావరణ పరిస్థితుల కారుణంగా వివిధ ప్రాంతాలు వివిధ రకాల ప్రకృతి ముప్పులను ఎదుర్కొంటున్నాయని నివేదిక వెల్లడించింది.

ముందస్తు చర్యలే పరిష్కారం

వాతావరణ మార్పులు కేవలం పర్యావరణ సమస్యగా మిగలడం లేదని జర్మన్ వాచ్ ఆందోళన వ్యక్తం చేసింది. వ్యవసాయం, ఆహార భద్రత, నీటి వనరులు, ప్రజారోగ్యం, దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రత్యక్ష ప్రభావం చూపుతున్నాయని పేర్కొంది. ప్రకృతి విపత్తులు సంభవించిన తర్వాత సహాయక చర్యలు చేపట్టడమే కాకుండా ముందస్తు హెచ్చరిక వ్యవస్థులను బలోపేతం చేయుడంతోపాటు వరద నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించింది. తుపాన్లను తట్టుకునే మౌలిక సదుపాయాలను నిర్మించి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొంది. వాతామురణ మార్పులను ఎదుర్కొనేలా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించకపోతే భవిష్యత్తులో ప్రాణ, ఆస్తి నష్టాలు మరింత పెరిగే ప్రుమాుదం ఉందని ఈ నివేదిక హెచ్చరించింది.

యూఎస్ డ్రీమ్స్‌కు బ్రేకులు!

విదేశీయుల అవకాశాల నిబంధనలు మరింత కఠినతరం

పీఈఆర్ఎం సర్టిఫికేషన్ నియమాలు కూడా..

కార్మికుల నియామక ప్రక్రియలో మార్పులు

అమెరికా నిపుణులు లేకపోతేనే విదేశీయులకు అవకాశాలు

అమెరికా కార్మిక శాఖ ప్రతిపాదన



అమరావతి: విదేశీయుల అమెరికా డాలర్ డ్రీమ్స్‌కు డోనాల్డ్ ట్రంప్ సర్కారు మరిన్ని బ్రేకులు వేస్తోంది. ప్రధానంగా అమెరికాలో వృత్తి నైపుణ్యంతో కూడిన ఉద్యోగాల్లో విదేశీయులకు అవకాశాల నిబంధనలను మరింత కఠినతరం చేయాలని నిర్ణయించింది. ప్రధానంగా ఫిజికల్ థెరపిస్ట్‌లు, నర్సుల నుంచి సైన్స్, ఆర్ట్స్ విభాగాల్లో అత్యున్నత నైపుణ్యం కలిగిన ప్రొఫెషనల్స్ వరకు వివిధ కేటగిరీల ఉద్యోగాలకు ఈ నిబంధనలను వర్తించనున్నాయి. ఈ మేరకు గ్రీన్‌కార్డ్ నిబంధనలను మరింత కఠినతరం చేస్తూ అమెరికా లేబర్ డిపార్ట్‌మెంట్ ప్రతిపాదనలను రూపొందించింది. ప్రోగ్రామ్ ఎలక్ట్రానిక్ రివ్యూ మేనేజ్‌మెంట్ (పీఈఆర్ఎం) కింద ఇమిగ్రేషన్ వీసా ప్రక్రియను సవరించాలని ప్రతిపాదించింది. పీఈఆర్ఎం నిబంధనలను ఇరవై ఏళ్ల తరువాత సవరించాలని నిర్ణయించడం గమనార్హం.

సవరణల్లోని ప్రధాన అంశాలు..

' టైలరింగ్ సంబంధిత ఉద్యోగాల్లో విదేశీయులకు ఇక నుంచి అవకాశాలు ఇవ్వరు. 'ఎక్కువ నైపుణ్యం, ఎక్కువ పారితోషకాలు లభించే ఉద్యోగాల్లో అమెరికన్లకే పెద్దపీట వేయాలని నిర్ణయించింది. అందుకే ఆ ఉద్యోగాలను అమెరికన్లతోనే భర్తీచేసేందుకు కాల వ్యవధిని పెంచారు. ఇప్పటివరకు వివిధ కేటగిరీల్లో ఉద్యోగాల కోసం అమెరికన్లు దరఖాస్తు చేసేందుకు 30 రోజుల గడువుతో నోటిఫికేషన్లు జారీచేస్తున్నారు. ఆ గడువులోగా అర్హులైన అమెరికన్లు లభించకపోతే విదేశీయులను ఆ ఉద్యోగాల్లో నియమిస్తున్నారు. ఈ 30 రోజుల గడువును 90 రోజులకు పెంచాలని ప్రతిపాదించారు. ఆ తర్వాతే ఖాళీగా ఉన్న ఉద్యోగాల్లో విదేశీయులకు అవకాశం కల్పించవచ్చు. ' ఇక ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో కంపెనీల యాజమాన్యాలకు ఉన్న ప్రత్యేక వెసులుబాటును రద్దుచేయాలని నిర్ణయించారు. కొన్ని ఉద్యోగాల భర్తీకోసం విదేశీయులు ఉత్తీర్ణత సాధించాల్సిన లేబర్ మార్కెట్ టెస్ట్‌ను కంపెనీల యాజమాన్యం అవసరమైతే రద్దుచేసేందుకు ఇప్పటివరకు అవకాశం ఉంది. దీంతో లేబర్‌మార్కెట్ టెస్ట్ నిర్వహించకుండానే విదేశీయులకు అమెరికన్ కంపెనీలు ఉద్యోగాల్లో నియమిస్తున్నాయి. అయితే, ఇక నుంచి లేబర్ టెస్ట్‌ను రద్దుచేసేందుకు అవకాశంలేదు. విదేశీయులు ఇక నుంచి కచ్చితంగా ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాల్సిందే. ' కంపెనీల యాజమాన్యాలు అమెరికాలో విదేశీ కార్మికులకు శాశ్వత నివాసం కోసం స్పాన్సర్ చేసేందుకు అవకాశం కల్పించే పీఈఆర్ఎం సర్టిఫికేషన్ నిబంధనలను కూడా కఠినతరం చేశారు. విదేశీ ఉద్యోగులను నియమించే ముందు తగిన అర్హతలున్న ఔత్సాహికులైన అమెరికా నిపుణులు అందుబాటులో లేరని ముందుగా తగిన ఆధారాలతో స్పష్టతనివ్వాలి. ప్రధానంగా గత రెండేళ్లలో అమెరికన్లను ఉద్యోగాల నుంచి తొలగించిన కంపెనీలు కచ్చితంగా ఆ నిబంధనను పాటించాలి. అనంతరమే విదేశీ కార్మికుల కోసం పీఈఆర్ఎం సర్టిఫికేషన్ కోసం దరఖాస్తు చేయాలి. ' కంపెనీలు తమ సొంత నియామక ప్రక్రియను నిర్వహించేందుకు అవకాశం ఉండదు. అమెరికాలోని అన్ని కంపెనీలు విదేశీ ఉద్యోగులు, కార్మికుల నియామకం కోసం విధానపరమైన నియామక ప్రక్రియను పాటించాలి.

మహిళలకు ప్రాతినిధ్యం కల్పించినప్పుడే నిజమైన సాధికారత సాధ్యం: వంగలపూడి అనిత

అమరావతి: మహిళలకు ప్రాతినిధ్యం కల్పించినప్పుడే నిజమైన సాధికారత సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం నవంబర్ 30న ప్రారంభం కానున్న లోక్‌సభ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని నిర్ణయించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఆమె సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. "మహిళా సాధికారత కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం కాకూడదు. రాజకీయాల్లోనూ మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి" అని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తోందని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేశారు. లోక్‌సభతో పాటు రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లును కేంద్ర ప్రభుత్వం తీసుకురానుండటం శుభపరిణామమని అనిత పేర్కొన్నారు. "దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే నిర్ణయాల్లో మహిళలు భాగస్వాములుగా మాత్రమే కాకుండా నిర్ణయాధికారులుగా ఎదగాలి. మహిళలు మార్పులో భాగం కావాలి.. మార్పుకు మార్గదర్శకులు కావాలి" అని ఆమె ఆకాంక్షించారు. చట్టసభల్లో మహిళలకు ప్రాధాన్యం పెరిగినప్పుడే ప్రజాస్వామ్యం మరింత పరిపుష్టమవు తుందని, కేంద్రం తీసుకుంటున్న ఈ చారిత్రక నిర్ణయం దేశవ్యాప్తంగా మహిళల్లో సరికొత్త విశ్వాసాన్ని నింపుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.

రామాయపట్నం రిఫైనరీకి బీపీసీఎల్ ఆమోదం..

:అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని రామాయపట్నంలో అత్యాధునిక రిఫైనరీ ఏర్పాటుకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) బోర్డు ఆమోదం తెలపడంపై రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. దేశ ఇంధన భద్రతను బలోపేతం చేయడంతో పాటు రిఫైనింగ్ సామర్థ్యాన్ని విస్తరించడంలో 9 ఎంఎంటీపీఏ సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధికి, భారీగా ఉద్యోగాల కల్పనకు ఈ రిఫైనరీ ఒక ప్రధాన ఉత్ప్రేరకంగా నిలుస్తుందని లోకేశ్ స్పష్టం చేశారు. ఈ మేరకు బీపీసీఎల్ తీసుకున్న నిర్ణయాన్ని తెలియజేసే సీఎన్‌బీసీ టీవీ18 మీడియా సంస్థ కథనాన్ని ఆయన రీపోస్ట్ చేస్తూ తన అభిప్రాయాలను పంచుకున్నారు. సీఎన్‌బీసీ టీవీ18 కథనం ప్రకారం, ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీపీసీఎల్ బోర్డు శనివారం (నవంబర్ 28) సమావేశమై రామాయపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ నిర్మాణానికి లాంఛనంగా ఆమోదం తెలిపింది. దాదాపు రూ.1,26,656 కోట్ల అంచనా వ్యయంతో ఈ మెగా ప్రాజెక్ట్‌ను చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్ట్ అమల్లోకి రావడానికి కేంద్ర క్యాబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ (సీసీఈఏ), ఇతర చట్టబద్ధమైన, నియంత్రణ సంస్థల ఆమోదాలు అవసరం కానున్నాయి. ఈ ప్రాజెక్ట్‌ను బీపీసీఎల్ తన పూర్తిస్థాయి అనుబంధ సంస్థ ద్వారా అభివృద్ధి చేయనుంది. దీని సాంకేతిక సామర్థ్యాలను పరిశీలిస్తే, ముడి చమురు శుద్ధి సామర్థ్యం ఏడాదికి 9 మిలియన్ మెట్రిక్ టన్నులుగా (9 వీమ్మూా) ఉండనుంది. దీనితో పాటు 1.5 ఎంఎంటీపీఏ సామర్థ్యంతో కూడిన మిక్స్‌డ్-ఫీడ్ ఇథిలీన్ క్రాకర్, సంబంధిత డౌన్‌స్ట్రీమ్ పెట్రోకెమికల్ యూనిట్లను ఏర్పాటు చేస్తారు. మొత్తంగా ఈ కాంప్లెక్స్ ఉత్పాదన వార్షికంగా 10.5 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండగా, పెట్రోకెమికల్ ఇంటెన్సిటీ సుమారు 34 శాతంగా నమోదవుతుంది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి అవసరమైన నిధులను ఈక్విటీ, రుణాల మిశ్రమం ద్వారా సమీకరించనున్నారు. ఈ అనుబంధ సంస్థలోకి విడతల వారీగా గరిష్ఠంగా రూ.44,330 కోట్ల వరకు ఈక్విటీ పెట్టుబడులు పెట్టేందుకు బీపీసీఎల్ బోర్డు ఇప్పటికే సూత్రప్రాయ అనుమతి ఇచ్చింది. ఇందులో గతంలో ఆమోదించిన రూ.4,900 కోట్ల భాగస్వామ్యం కూడా కలిసి ఉంది. షెడ్యూల్ ప్రకారం, ఈ మెగా రిఫైనరీ ప్రాజెక్ట్ 2032 జూలై నాటికి వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించే లక్ష్యంతో పని చేస్తోంది. ప్రస్తుతం బీపీసీఎల్ వార్షిక రిఫైనింగ్ సామర్థ్యం 35.3 ఎంఎంటీపీఏగా ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సంస్థ తన సామర్థ్యాన్ని మించి 116.6 శాతం వినియోగంతో నడిచింది. దేశీయంగా పెరుగుతున్న రవాణా ఇంధనాల కొరతను అధిగమించడంతో పాటు, పెట్రోకెమికల్స్ రంగంలో పెరుగుతున్న డిమాండ్-సరఫరా అంతరాన్ని భర్తీ చేయడంలో ఈ కొత్త ప్రాజెక్ట్ ఎంతో దోహదపడుతుంది. ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చడం ద్వారా ఏపీ పారిశ్రామిక ముఖచిత్రం గణనీయంగా మారే అవకాశం ఉంది.

తెలంగాణలో 17 నుంచి 26కు పెరగనున్న ఎంపీ సీట్ల సంఖ్య.. డీలిమిటేషన్ బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న సవరించిన నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లుకు భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. పార్లమెంట్‌లో ఈ బిల్లుకు అనుకూలంగా తమ పార్టీకి చెందిన ముగ్గురు రాజ్యసభ సభ్యులు ఓటు వేస్తారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాలే పరమావధిగా ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. డీలిమిటేషన్ అంశంపై తమ వైఖరి ఎప్పుడూ స్పష్టంగానే ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాల పార్లమెంటరీ ప్రాతినిధ్యంలో ఎలాంటి తగ్గుదల ఉండకూడదని, తెలంగాణకు జరిగే ఏ అన్యాయాన్నీ సహించేది లేదని తేల్చిచెప్పారు. 2051 వరకు అంతర్రాష్ట్ర ప్రాతినిధ్య నిష్పత్తి మారకుండా రక్షణ కల్పించాలనేది తమ డిమాండ్ అని గుర్తుచేశారు. అన్ని రాష్ట్రాల్లో సీట్లను 50 శాతం సమానంగా పెంచాలన్న తాజా ప్రతిపాదన తమ ఆందోళనలను పరిష్కరిస్తోందని తెలిపారు. ఈ సవరించిన బిల్లు ఆమోదం పొందితే తెలంగాణ లోక్‌సభ స్థానాల సంఖ్య ప్రస్తుతమున్న 17 నుంచి ఏకంగా 26కు పెరుగుతుందని కేటీఆర్ వివరించారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేయడానికి తాము ఎప్పుడూ కట్టుబడి ఉన్నామని, దానికి నియోజకవర్గాల పునర్విభజన మార్గం సుగమం చేస్తోందని అన్నారు. కాగా, తమిళనాడులోని డీఎంకే సైతం తమ ప్రధాన డిమాండ్లను ఆమోదించినందుకుగానూ బిల్లుకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ వెనువెంటనే బీఆర్ఎస్ కూడా ఇదే బాటలో నిర్ణయం తీసుకోవడం జాతీయ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.

వైసీపీ, టీడీపీలకు వేర్వేరు న్యాయమా?

భూమా అఖిలప్రియ ధ్వజం

అమరవతి : స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నంద్యాల జిల్లాలో చోటుచేసుకున్న ఘర్షణలు, దాడులపై ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తీవ్రస్థాయిలో స్పందించారు. పోలీసుల తీరు పక్షపాతంగా ఉందంటూ నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో "వైసీపీ, టీడీపీలకు వేర్వేరు న్యాయమా?" అంటూ పోలీసు యంత్రాంగాన్ని నేరుగా ప్రశ్నించారు. అధికార, ప్రత్యర్థి పార్టీల విషయంలో పోలీసులు ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని అఖిలప్రియ ఆరోపించారు. "వైసీపీ నేతలపై చిన్న దాడి జరిగినా వెంటనే అరెస్టులు చేస్తున్నారు. అదే టీడీపీ కార్యకర్తలపై దాడులు జరిగినా పోలీసుల చర్యలు శూన్యం" అని ఆమె మండిపడ్డారు. ఇటీవల చాగలమర్రిలో జరిగిన ఘటనను ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. "చాగలమర్రిలో 150 కుటుంబాలు టీడీపీలో చేరుతుంటే వైసీపీ నేతలు దాడి చేశారు" అని తెలిపారు. ఈ దాడికి సంబంధించి తీవ్రమైన సెక్షన్ల కింద కేసులు పెట్టినా పురోగతి లేదని ఆమె విమర్శించారు. "చాగలమర్రి ఘటనలో 24 మందిపై 307 కేసు నమోదైనా అరెస్టులు లేవు" అని ఆమె స్పష్టం చేశారు. స్థానిక పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి భారీ విజయాన్ని కట్టబెట్టారని, దాంతో వైసీపీ నేతలు ఓర్వలేక దాడులకు తెగబడుతున్నారని ఆరోపించారు. తమ శ్రేణులపై జరుగుతున్న దాడులను పోలీసులు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని, ఈ వ్యవహారాన్ని హోంమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అసెంబ్లీలోనూ గళం విప్పుతామని అఖిలప్రియ స్పష్టం చేశారు.

తెలంగాణ విద్యుత్తు రంగ అభివృద్ధికి సహకరించండి

దిల్లీ: తెలంగాణలో పెరుగుతున్న విద్యుత్తు అవసరాలకు అనుగుణంగా విద్యుత్తు ఉత్పత్తి, పంపిణీ వ్యవస్థలను మరింత బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. శుక్రవారం ఆయన దిల్లీలో కేంద్ర విద్యుత్తు, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రాల విద్యుత్తు శాఖ మంత్రుల సదస్సులో పాల్గొని ప్రసంగించారు. "స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, విద్యుత్తు పంపిణీ నష్టాల తగ్గింపు, బకాయిల చెల్లింపు, విద్యుత్తు నిల్వ సామర్థ్యం పెంపు వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. వీటి కోసం ఆర్‌డీఎస్ఎస్ కింద రూ.25,096 కోట్ల విలువైన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)లను ఇప్పటికే పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు సమర్పించాం. వీటికి 60 రోజుల్లో ఆమోదం తెలపాలి. 92 గిగావాట్ అవర్ల విద్యుత్తు నిల్వ సామర్థ్యం కోసం రూ.14,500 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) అందించాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం అభినందనీయం. అయితే ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్తు ఉత్పత్తి సంస్థలు చేపట్టే పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు ఈ ఆర్థిక సాయం అందే అవకాశం లేదు. కావున రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు చేపట్టే పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు మెగావాట్‌కు రూ.కోటి చొప్పున వీజీఎఫ్ అందించాలి. టీజీ జెన్‌కో చేపట్టనున్న కల్వూరు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు కేంద్ర విద్యుత్తు ప్రాధికార సంస్థ (సీఈఏ) ఆమోదం తెలిపేలా చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం టెండర్లు చేపట్టిన 2,000 మెగావాట్ అవర్ల బ్యాటరీ విద్యుత్తు నిల్వ ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలి.

విద్యుత్తు ప్రసార వ్యవస్థకు జాతీయ హోదా కల్పించాలి..

అంతర్రాష్ట్ర విద్యుత్తు ప్రసారానికి సంబంధించి జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్ (జీఎన్ఏ) విధానానికి తెలంగాణ మద్దతిస్తుంది. అయితే, తెలంగాణకు 5,801 మెగావాట్ల నెట్‌వర్క్ యాక్సెస్‌లో ఎలాంటి మార్పు లేకపోయినప్పటికీ, 2025 అక్టోబరులో రూ.195 కోట్లు, నవంబరులో రూ.145 కోట్లు ప్రసార ఛార్జీలు విధించారు. రాష్ట్రాల వారీగా విద్యుత్తు ప్రసార ఛార్జీల లెక్కింపును ప్రతినెలా వెల్లడించాలి. మెగావాట్‌కు వార్షిక ప్రాతిపదికన ఛార్జీలను నిర్ణయించి ఏడాదికొకసారి సర్దుబాటు చేసే విధానం అమలు చేయాలి. దక్షిణ భారతదేశానికి 6,000 మెగావాట్ల విద్యుత్తును అందించే రాయ్‌గఢ్-పుగళూర్-త్రిస్సూర్ హెచ్‌బీడీసీ విద్యుత్తు ప్రసార వ్యవస్థకు పూర్తిస్థాయిలో జాతీయ హోదా కల్పించాలి. కేంద్ర విద్యుత్తు ప్రాధికార సంస్థ ఆమోదించిన విద్యుత్తు వనరుల ప్రణాళిక మేరకు రాష్ట్రాలు సమకూర్చుకునే విద్యుత్తు సామర్థ్యానికి 2030 మార్చి 31 వరకు ప్రసార ఛార్జీల మినహాయింపును పొడిగించాలి" అని భట్టి విక్రమార్క కేంద్రాన్ని కోరారు.

రాజమండ్రి కోర్టుకు 222 ఏళ్ల చరిత్ర..

సావనీర్ విడుదల చేసిన చంద్రబాబు

అమరావతి: తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయస్థానం ఏర్పాటై 222 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, అలాగే రాజమండ్రి బార్ అసోసియేషన్ 131 ఏళ్ల వేడుకలను పురస్కరించుకుని రాజమండ్రిలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ చారిత్రక మైలురాయి వేడుకలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు న్యాయ వ్యవస్థలోని అత్యున్నత ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ వేడుకల్లో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎస్వీఎన్ భట్టి (సరస వెంకటనారాయణ భట్టి), జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ పి. నరసింహ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్, త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రామచంద్రరావు, ఏపీ హైకోర్టుకు చెందిన పలువురు న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు హాజరయ్యారు. ఒకే వేదికపైకి ఇంతమంది న్యాయకోవిదులు, ప్రభుత్వాధినేత రావడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఈ సందర్భంగా ఈస్ట్ గోదావరి జిల్లా కోర్టు సుదీర్ఘ ప్రస్థానం, రాజమండ్రి బార్ అసోసియేషన్ అందించిన సేవలను ప్రతిబింబించేలా రూపొందించిన ప్రత్యేక సావనీర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు, సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు. న్యాయ పరిపాలనలో శతాబ్దాల చరిత్ర కలిగిన తూర్పు గోదావరి జిల్లా కోర్టు, స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే న్యాయవాద వృత్తిలో విశేష సేవలందించిన రాజమండ్రి బార్ అసోసియేషన్ ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించాయని ఈ సందర్భంగా ప్రముఖులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన ప్రముఖ న్యాయవాదులు, న్యాయశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దక్షిణాది రాష్ట్రాల చారిత్రక విజయం..

డీలిమిటేషన్ సవరణలపై స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు!

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న సవరించిన నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లులో తమ ప్రధాన డిమాండ్లను చేర్చడం తమిళనాడుతో పాటు ఇతర దక్షిణాది రాష్ట్రాల సాధించిన చారిత్రక విజయమని డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ అభివర్ణించారు. 2024 నుంచి తాము చేసిన నిరంతర పోరాటానికి దక్కిన ఫలితమిదని ఆయన పేర్కొన్నారు. చెన్నైలోని అన్నా అరివాలయంలో జరిగిన పార్టీ ఎంపీల సమావేశంలో సవరించిన బిల్లుకు మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసిన అనంతరం స్టాలిన్ మాట్లాడారు. ఏప్రిల్‌లో ఈ బిల్లును వ్యతిరేకిస్తూ తాము లేవనెత్తిన రెండు కీలక షరతులను కేంద్రం లిఖితపూర్వకంగా ముసాయిదాలో పొందుపరిచిందని స్టాలిన్ స్పష్టం చేశారు. 1971 జనాభా లెక్కల ఆధారంగా అన్ని రాష్ట్రాల పార్లమెంటరీ స్థానాలను సమానంగా 50 శాతం పెంచే వెసులుబాటు కల్పించడం ద్వారా దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గుతుందనే ఆందోళనకు తెరపడిందని తెలిపారు. భావోద్వేగాలకు లోనుకాకుండా రాజకీయ పార్టీలు ఈ అంశాన్ని నిష్పాక్షికంగా చూడాలని హితవు పలికారు. ఇలాంటి చక్కని రక్షణలతో కూడిన డీలిమిటేషన్ అవకాశాన్ని వదులుకుంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రయోజనాలకు దీర్ఘకాలిక భద్రత కల్పించేలా అన్ని అంశాలను క్షు

లక్ష్మీదేవిపల్లిలోని సుగుణ కంపెనీలో సీసీఎస్ పోలీసుల తనిఖీలు

12 మందికి డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణైనట్లు

సమాచారం.. పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు!





పరిగి,నియోజకవర్గం,నవంబర్ 28,(ఆర్ టి ఐ ఎక్స్(ప్రెస్)న్యూస్ : పరిగి మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో ఉన్న సుగుణ కంపెనీలో శనివారం ఉదయం సీసీఎస్ పోలీసుల బృందం ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. కంపెనీలో పనిచేస్తున్న కొందరు కార్మికులు డ్రగ్స్ వినియోగిస్తూ విధులకు హాజరవుతున్నారనే సమాచారంతో పోలీసులు ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ తనిఖీల్లో భాగంగా కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, వారిలో 12 మందికి డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా వచ్చినట్లు సమాచారం. దీంతో పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. వీరిలో బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన కార్మికులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలుస్తోంది. కంపెనీలో డ్రగ్స్ వినియోగం జరుగుతోందన్న సమాచారంపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. కార్మికులకు డ్రగ్స్ ఎక్కడి నుంచి సరఫరా అవుతున్నాయి? వారికి ఎవరు అందిస్తున్నారు? ఈ వ్యవహారం వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా? అనే కోణాల్లో పోలీసులు విచారణ చేపడుతున్నట్లు సమాచారం. కేవలం వినియోగదారులకే పరిమితం కాకుండా డ్రగ్స్ సరఫరా వెనుక ఉన్న వ్యక్తులు, నెట్‌వర్క్‌ను గుర్తించేందుకు పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. కంపెనీ పరిసరాల్లో తనిఖీలు కొనసాగుతున్నట్లు సమాచారం. పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేసే కార్మికుల మధ్య మత్తు పదార్థాల వినియోగం జరుగుతుందనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. యువత, కార్మికుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని డ్రగ్స్ సరఫరా, వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అయితే ఈ ఘటనకు సంబంధించి పోలీసుల అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

వికారాబాద్ జిల్లావ్యాప్తంగా ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్

1,019 వాహనాల తనిఖీ.. 206 ఈ-పెట్టి కేసులు, 56 డీడీ కేసులు నమోదు



పరిగి, నవంబర్ 28,(ఆర్ టి ఐ ఎక్స్(ప్రెస్)న్యూస్ : వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. జిల్లాలోని 20 పోలీస్ స్టేషన్ల పరిధిలో రాత్రి 8 గంటల నుంచి 10 గంటల వరకు ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్రాల వాహనాలతో పాటు భారీ వాహనాలను తనిఖీ చేసి, వాహనాల



ధ్రువపత్రాలు, ట్రాఫిక్ నిబంధనల అమలును పరిశీలించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 1,019 వాహనాలను తనిఖీ చేయగా, 206 ఈ-పెట్టి కేసులు, 56 డీడీ కేసులు నమోదు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 294 ఈ-చలాన్లు విధించి, మొత్తం రూ.1,28,516 జరిమానా విధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. ప్రధాన కూడళ్లు, రహదారులు, రద్దీ ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగించాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా తనిఖీలు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నేర నియంత్రణకు ఇలాంటి ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లను నిరంతరం కొనసాగించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ ధరించాలని ఎస్పీ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, ప్రజల భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ కోరారు.

జలవాగు, నల్లివారిగూడెం గ్రామాలకు రోడ్లు వేయాలి

దమ్మపేట ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట బీజేపీ పోరు దీక్ష

ఎమ్మెల్యే ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి -- బీజేపీ నాయకుడు తంబళ్ల రవి



అశ్వారావుపేట ఆర్సి / నవంబర్ 28(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): దమ్మపేట మండల పరిధిలోని జలవాగు, నల్లివారిగూడెం గిరిజన గ్రామాలకు తక్షణమే రహదారి సౌకర్యం కల్పించాలని, అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా గుంతలమయంగా మారిన రహదారులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు దమ్మపేట ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట పోరు దీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ బీజేపీ నాయకుడు తంబళ్ల రవి మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా జలవాగు, నల్లివారిగూడెం గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేక గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ప్రసవ సమయంలో ఆసుపత్రులకు వెళ్లేందుకు, అత్యవసర వైద్య సేవలు పొందేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు కూడా రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వాలు మారుతున్నా గిరిజనుల బతుకులు మాత్రం మారడం లేదని విమర్శించారు.



ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న నాయకులు ఏసీ కార్లలో తిరుగుతుంటే, గిరిజన ప్రజలు మాత్రం కనీస రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే గతంలో ఇచ్చిన హామీనినిలబెట్టుకోవాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి జలవాగు, నల్లివారిగూడెం గ్రామాలకు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో గిరిజన ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంఆర్ఓ, ఎంపీడీఓలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట, అశ్వారావుపేట, ములకలపల్లి మండలాలకు చెందిన బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమసమాజ స్థాపనకు బాటలు వేసిన మహోనీయుడు మహాత్మా జ్యోతిరావ్ ఫూలే

నేడు మహాత్మా జ్యోతిరావ్ ఫూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన బి ఆర్ ఎస్ నాయకులు



పరిగి,నియోజకవర్గం,నవంబర్ 28, (ఆర్ టి ఐ ఎక్స్(ప్రెస్)న్యూస్ : భారతదేశ సామాజిక చరిత్రలో విద్యా విప్లవానికి, సమానత్వ పోరాటానికి పునాదులు వేసిన మహోనీయుడు మహాత్మా జ్యోతిరావ్ గోవిందరావు ఫూలే అని పలువురు సామాజిక చైతన్యవాదులు పేర్కొన్నారు. నవంబర్ 28న ఆయన వర్ధంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ఆయన చేసిన సేవలను, సామాజిక సంస్కరణలను స్మరించుకుంటున్నారు. 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించిన జ్యోతిరావ్ ఫూలే చిన్నతనం నుంచే కులవివక్ష, సామాజిక అసమానతలను ఎదుర్కొన్నారు. 1848లో తన బ్రాహ్మణ స్నేహితుడి వివాహ వేడుకలో కులం పేరుతో అవమానానికి గురికావడం ఆయన జీవితంలో కీలక మలుపుగా మారింది. సమాజంలో నెలకొన్న కులవివక్ష, అసమానతలను రూపుమాపాలనే సంకల్పంతో సామాజిక ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.

బాలికల విద్యకు నాంది పలికిన ఫూలే దంపతులు

స్త్రీలకు, అణగారిన వర్గాలకు విద్యను దూరం చేసిన రోజుల్లోనే 1848లో పూణేలోని భిడే వాడాలో బాలికల పాఠశాలను ప్రారంభించారు. తన భార్య సావిత్రిబాయి ఫూలేకు స్వయంగా విద్యాబోధన చేసి, ఉపాధ్యాయ శిక్షణ ఇప్పించి మహిళా విద్యకు మార్గదర్శకంగా నిలిపారు. పాఠశాలకు వెళ్తున్న సావిత్రిబాయిపై ఛాందసవాదులు బురద, పేడ విసిరి అవమానించినప్పటికీ ఆమె వెనుకడుగు వేయకుండా విద్యాబోధన కొనసాగించారు. విద్యా ఉద్యమాన్ని అడ్డుకునేందుకు ఫూలే దంపతులను ఇంటి నుంచి బయటకు పంపించినా, వారు తమ ఆశయాలను విడిచిపెట్టలేదు. బాలికలకు, అణగారిన వర్గాల పిల్లలకు విద్య అందించడమే లక్ష్యంగా ముందుకు సాగారు.

అంటరానితనంపై పోరాటం

కులవివక్ష, అంటరానితనం, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా జ్యోతిరావ్ ఫూలే నిరంతరం పోరాడారు. 1868లో తన ఇంటి ఆవరణలోని మంచినీటి బావిని అణగారిన వర్గాల ప్రజలందరికీ అందుబాటులో ఉంచి సమానత్వానికి ఆదర్శంగా నిలిచారు. స్త్రీల హక్కుల కోసం, వితంతువుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కృషి చేశారు. బాల్యవివాహాలను వ్యతిరేకిస్తూ, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారు. వితంతువుల రక్షణ కోసం 1863లో బాలహత్య ప్రతిబంధక్ గృహాన్ని ఏర్పాటు చేశారు. అక్కడ జన్మించిన యశ్వంత్‌ను దత్తత తీసుకుని వైద్యుడిగా తీర్చిదిద్దారు.

సత్యశోధక్ సమాజ్ స్థాపన

1873లో సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించి కులాధిపత్యం, పురోహిత ఆధిపత్యం, మూఢనమ్మకాలు, సామాజిక దోపిడీకి వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కల్పించారు. కులమతాలకు అతీతంగా మనుషులందరూ సమానమేనని చాటిచెప్పారు. పురోహితుల ప్రమేయం లేకుండా వివాహాలు నిర్వహించే విధానాన్ని ప్రోత్సహించారు. రైతులు, కార్మికుల సమస్యలపై కూడా ఆయన గళమెత్తారు. రైతుల కష్టాలు, భూస్వాముల దోపిడీ, సామాజిక అసమానతలను తన రచనల ద్వారా ప్రజలకు వివరించారు. 'గులాంగిరి', 'షెట్కర్యచా ఆసుడ్' వంటి రచనలతో సమాజంలో చైతన్యం తీసుకొచ్చారు.

మహాత్మా బిరుదుతో గౌరవం

జ్యోతిరావ్ ఫూలే చేసిన సామాజిక సేవలను గుర్తించి 1888 మే 11న ముంబైలో జరిగిన బహిరంగ సభలో ఆయనకు 'మహాత్మా' అనే బిరుదును ప్రదానం చేశారు. మహిళలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషికి ఈ గౌరవం గుర్తింపుగా నిలిచింది.విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ అవిద్య వల్ల బుద్ధి, నీతి, అభివృద్ధి, సంపద క్షీణిస్తాయని ఆయన చేసిన బోధన సమాజానికి నేటికీ మార్గదర్శకంగా నిలుస్తోంది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సైతం జ్యోతిరావ్ ఫూలేను తన గురువుగా భావించారు.

ఆయన ఆశయాలే సమాజానికి మార్గదర్శకం

కులవివక్ష లేని సమాజం, మహిళలకు సమాన హక్కులు, ప్రతి ఒక్కరికీ విద్య, అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం కల్పించడమే జ్యోతిరావ్ ఫూలే ఆశయాలుగా నిలిచాయి. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధించాలంటే విద్య, చైతన్యం ఎంతో అవసరమని ఆయన తన జీవిత పోరాటం ద్వారా నిరూపించారు. మహాత్మా జ్యోతిరావ్ ఫూలే ఆశయాలను ఆచరణలో పెట్టడం, కులమతాలకు అతీతంగా ప్రతి మనిషిని గౌరవించడం, విద్య ద్వారా సమాజ అభివృద్ధికి కృషి చేయడమే ఆ మహానీయుడికి మనం అందించే నిజమైన నివాళి. ఆయన వర్ధంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావ్ ఫూలేకు ఘన నివాళులు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బేతు ప్రవీణ్ కుమార్ రెడ్డి, రంగాపూర్ సర్పంచ్ అరవింద్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ ముదిరాజ్, కౌన్సిలర్ మీది గడ్డ శ్రీనివాస్, కౌన్సిలర్, నరేష్, కౌన్సిలర్, రవి జెఏసి, కౌన్సిలర్ వార్ల రవికుమార్, కౌన్సిలర్ అనేం ఆంజనేయులు, కౌన్సిలర్, తాహెర్ అలీ, బాలాల,ఎమ్ డి గౌస్, శేఖర్,మునీర్,అనేం నరేష్ తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి

పిలుపునిచ్చిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి



పరిగి,నియోజకవర్గం,నవంబర్ 28,(ఆర్‌టీఐ ఎక్స్(ప్రెస్)న్యూస్ : తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా, ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన దీక్షా దివస్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని నవంబర్ 29న పరిగి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్న కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువత, తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేశ్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపించేందుకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ చేపట్టిన దీక్ష యావత్ తెలంగాణ సమాజాన్ని ఒక్కతాటిపైకి తీసుకువచ్చి, ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమానికి కొత్త ఊపిరి పోసిందని గుర్తుచేశారు. నాటి ఉద్యమ రోజుల్లో తెలంగాణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, మహిళలు, యువత కులమతాలకు అతీతంగా ఏకమై ప్రత్యేక రాష్ట్రం కోసం సాగించిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు. ఎన్నో త్యాగాలు, పోరాటాలు, ఉద్యమకారుల కృషి ఫలితంగా తెలంగాణ రాష్ట్ర కల సాకారమైందని పేర్కొన్నారు. దీక్షా దివస్ అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, ఆత్మాభిమానం, ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షకు ప్రతీక అని మహేశ్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన పోరాటాన్ని, ఉద్యమకారుల త్యాగాలను నేటి యువతకు తెలియజేయడంతో పాటు భవిష్యత్ తరాలకు ఉద్యమ చరిత్రను గుర్తుచేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ నేపథ్యంలో నవంబర్ 29వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు పరిగిలోని శారద గార్డెన్-1లో నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమానికి బీఆర్ఎస్ శ్రేణులు సమయానికి చేరుకోవాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి చాటుతూ, రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాట చరిత్రను స్మరించుకునేలా ప్రతి ఒక్కరూ దీక్షా దివస్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కొప్పుల మహేశ్ రెడ్డి పిలుపునిచ్చారు.

కార్యక్రమ వివరాలు:

- తేదీ: 29 నవంబర్ 2026, ఆదివారం

- సమయం: మధ్యాహ్నం 1:00 గంటలకు

- వేదిక: శారద గార్డెన్-1, పరిగి-

భూ రీసర్వే పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి

రైతులకు స్పష్టమైన భూ హక్కుల కల్పనే లక్ష్యం

క్షేత్రస్థాయి సర్వేతోపాటు డేటా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



మహదేవపూర్ మండల ప్రతినిధి 28 నవంబర్ ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చేపడుతున్న భూ రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. దాదాపు పందేళ్ల తర్వాత చేపడుతున్న ఈ భూ రీసర్వే ద్వారా భూ రికార్డుల్లో పారదర్శకత పెంపొందించడంతోపాటు, భూ వివాదాలకు పరిష్కారం చూపి రైతులకు స్పష్టమైన భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. శనివారం జిల్లా ఐడీఓసీ సమావేశ మందిరంలో సర్వే, భూ రికార్డుల శాఖ, తహసీల్దార్లు, గ్రామ పంచాయతీ అధికారులకు నిర్వహించిన భూ రీసర్వే శిక్షణ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సౌరభ్ శర్మ, సీసీఎల్ఏ సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో భూముల సర్వే నిర్వహించడంతోపాటు, సమాచార నమోదు ప్రక్రియను కూడా సమాంతరంగా పూర్తి చేయాలని సూచించారు. నవంబర్ 20న జారీ చేసిన తాజా ఉత్తర్వులు, ప్రామాణిక కార్యాచరణ విధానాలను అధికారులు క్షుణ్ణంగా అధ్యయనం చేసి విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.

గ్రామసభల ద్వారా రైతులకు అవగాహన

భూ రీసర్వే ప్రారంభానికి ముందుగా ప్రతి గ్రామంలో గ్రామసభ నిర్వహించి భూ యజమానులకు సర్వే ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. పట్టా భూములకు ఫారం-9, ప్రభుత్వ భూములకు ఫారం-10 నోటీసులు జారీ చేయాలని సూచించారు. సర్వే ప్రారంభానికి కనీసం నాలుగు రోజుల ముందుగానే పట్టాదారులకు సమాచారం అందించాలని, భూముల హద్దుల గుర్తింపునకు అవసరమైన జెండాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.

భూ రికార్డుల నమోదులో తప్పులకు తావివ్వొద్దు

భూభారతి పోర్టల్ నుంచి పొందిన క్షేత్రస్థాయి రిజిస్టర్లలో మొదటి తొమ్మిది కాలమ్స్ వివరాలు స్వయంచాలకంగా నమోదవుతాయని తెలిపారు. 10 నుంచి 14వ కాలమ్స్‌లో ఎల్‌పీఎం నంబర్లు, క్షేత్రస్థాయి విస్తీర్ణ వివరాలను సర్వేయర్లు నమోదు చేయాలని సూచించారు. రెవెన్యూ రికార్డుల్లోని వివరాలకు, క్షేత్రస్థాయి కొలతలకు మధ్య వ్యత్యాసాలు ఉన్నట్లయితే వాటికి గల కారణాలను ప్రత్యేక వ్యాఖ్యల విభాగంలో స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. భూముల కొలతలు, రికార్డుల నమోదులో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరించారు.

రైతుల అభ్యంతరాల పరిష్కారానికి ప్రత్యేక శిబిరాలు

సబ్ కలెక్టర్ సౌరభ్ శర్మ మాట్లాడుతూ రీసర్వే పూర్తయిన అనంతరం సంబంధిత నోటీసులు జారీ చేసి ప్రతి గ్రామంలో మూడు నుంచి నాలుగు రోజులపాటు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని సూచించారు. రైతుల నుంచి వచ్చే అభ్యంతరాలు, భూముల విస్తీర్ణంలో తేడాలు, ఉమ్మడి ఖాతాల విభజనకు సంబంధించిన సమస్యలను చట్టబద్ధమైన ఆధారాలు, పరస్పర అంగీకారం మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రీసర్వే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి దశలో పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు.

భూభారతి పోర్టల్‌లో తుది వివరాల నమోదు

సర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించిన క్షేత్రస్థాయి రిజిస్టర్లను గ్రామ పంచాయతీ అధికారుల ఖాతా ద్వారా భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. సర్వేయర్, తహసీల్దార్ స్థాయిలో నాణ్యతా తనిఖీలు నిర్వహించిన అనంతరం కేంద్ర సర్వే కార్యాలయ పరిశీలన ప్రక్రియను పూర్తి చేసి తుది సమాచారాన్ని నమోదు చేయాలని తెలిపారు. తహసీల్దార్లు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సర్వే పనుల పురోగతిని పర్యవేక్షించాలని, నిర్ణీత గడువులోగా ఎలాంటి జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

శిక్షణలో పాల్గొన్న అధికారులు

ఈ కార్యక్రమంలో డీఆర్వో వసంత కుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, సర్వే మరియు భూ రికార్డుల విభాగం డిప్యూటీ డైరెక్టర్ సమీనా బేగం, రెవెన్యూ శాఖ జోనల్ అధికారి లావణ్య, సర్వే విభాగం జోనల్ అధికారి కేశవులు, అన్ని మండలాల తహసీల్దార్లు, సీసీఎల్ఏ సిబ్బంది, రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. కొత్తపల్లిన్యూ లో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' ప్రారంభం..

మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా కన్నెపల్లిలో రక్తదాన శిబిరం

రక్తదానం -- ప్రాణదానం.. సామాజిక సేవలో యువత భాగస్వామ్యం కావాలి



కౌటాల, నవంబర్ 28 (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం కన్నెపల్లి గ్రామంలో మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతిని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవంధార వాలంటరీ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొని రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంపొందించుకొని స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయండి.. ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడండి.. ఇదే మహాత్మా జ్యోతిబాపూలేకు నిజమైన నివాళి.

కొండగట్టులో ఈ నెల 30న దర్శనాలు, ఆర్జిత సేవలు తాత్కాలిక నిలిపివేత....

గవర్నర్ పర్యటన నేపథ్యంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆంక్షలు..

ఆలయ ఈవో అంజనా రెడ్డి



జగిత్యాల జిల్లా, కొండగట్టు, నవంబర్ 28, అర్ టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పర్యటన సందర్భంగా ఈ నెల 30వ తేదీన (30.11.2026, సోమవారం) కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో పలు సేవలు మరియు దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) అంజనా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గవర్నర్ ఆలయ సందర్శన నేపథ్యంలో భద్రతా మరియు ఇతర పరిపాలనా ఏర్పాట్ల దృష్ట్యా సోమవారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు స్వామివారి సాధారణ దర్శనాలు, అభిషేకాలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు, వాహన పూజలు మరియు ఇతర పూజా కార్యక్రమాలను నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. గవర్నర్ పర్యటన మరియు స్వామివారి దర్శనం పూర్తయిన అనంతరం యథావిధిగా భక్తుల దర్శనాలు, వాహన పూజలు మరియు అన్ని పూజా కార్యక్రమాలు తిరిగి ప్రారంభించబడతాయని స్పష్టం చేశారు. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి, దేవస్థాన అధికారులకు సహకరించవలసిందిగా ఆలయ ఈఓ అంజనా రెడ్డి కోరారు.

మహాత్మా జ్యోతిరావ్ పూలేకు ఘన నివాళులు.

కోయావాగులో మాలి సంఘం జెండా ఆవిష్కరించిన లెండుగురే శ్యామ్‌రావు.





కాగజ్‌నగర్, నవంబర్ 28 (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్): భారతదేశ సామాజిక విప్లవ పితామహుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావ్ పూలే 136వ వర్ధంతి సందర్భంగా కాగజ్‌నగర్ మండలంలోని కోయావాగు గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండుగురే శ్యాంరావు మాలి సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావ్ పూలే కులవివక్ష, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం, విద్యా వెలుగులు అందించిన మహనీయుడని కొనియాడారు. మహిళా విద్య అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ముఖ్యంగా మాలి సమాజ యువత విద్యకు ప్రాధాన్యతనిస్తూ సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే మహాత్మా పూలేకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. కోయావాగులో ఆవిష్కరించిన మాలి సంఘం జెండా సమాజ ఐక్యతకు, అభ్యున్నతికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు.జోహార్ మహాత్మా జ్యోతిరావ్ పూలే! జై పూలే -- జై మాలి సమాజ్!

మహాదేవపూర్, పలిమెల మండలాలకు వేర్వేరుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు

పలిమెల మండల కేంద్రంగా నూతన సహకార సంఘం ఏర్పాటు..

మహాదేవపూర్‌లో యథావిధిగా కొనసాగనున్న ప్రస్తుత సంఘం



మహదేవపూర్ మండల ప్రతినిధి 28 నవంబర్ ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ మహాదేవపూర్, పలిమెల మండలాల రైతులకు సంబంధించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల విభజన, నూతన సంఘం ఏర్పాటు ప్రక్రియకు సంబంధించి జిల్లా సహకార శాఖ కీలక ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుతం మహాదేవపూర్ మండల కేంద్రంగా సేవలందిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుంచి పలిమెల మండలానికి ప్రత్యేకంగా నూతన సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు మహాదేవపూర్ మండలంలో ప్రస్తుతం సేవలందిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని మహాదేవపూర్ కేంద్రంగానే కొనసాగిస్తూ, పలిమెల మండల కేంద్రంగా నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేసేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహకార అధికారి 2026 నవంబర్ 28న అధికారిక నోటిఫికేషన్ విడుదల చేశారు. నోటిఫికేషన్ ప్రకారం ఈ నెల 28వ తేదీ నుంచి ఏడు రోజులలోపు సహకార సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు. అలాగే నోటిఫికేషన్ విడుదలైన తేదీ నుంచి 21 రోజులలోపు ఈ ప్రక్రియకు సంబంధించి ప్రజలు, రైతులు తమ సలహాలు, సూచనలు, అభ్యంతరాలను జిల్లా సహకార అధికారి లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ నిర్ణయంతో మహాదేవపూర్, పలిమెల మండలాలకు ప్రత్యేకంగా సహకార సంఘాల ఏర్పాటు దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ ప్రక్రియ పూర్తయితే ఆయా మండలాల రైతులకు సహకార సేవలు మరింత చేరువయ్యే అవకాశం ఉంది. ఈ విషయాన్ని సంఘ అధ్యక్షులు చల్ల తిరుపతిరెడ్డి, సంఘ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) కుమ్మరి రాజబాబు వెల్లడించారు.

కరీంనగర్ జిల్లా స్థాయి జాతీయ గ్రంథాలయ వారోత్సవాల

పాటల పోటీలలో అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థికి ప్రథమ బహుమతి



మానకొండూరు నవంబర్ 28 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి గ్రంథాలయం జ్ఞాన సంపదకు నిలయమని, అది పుస్తకాల భాండాగారం మాత్రమే కాదని విద్యార్థుల విజ్ఞానాన్ని, ఆలోచనా శక్తిని, సృజనాత్మకతను పెంపొందించే దేవాలయమని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థికి జిల్లా స్థాయి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నిర్వహించినటువంటి పాటల పోటీలలో ప్రథమ స్థానం కైవసం చేసుకోవడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రకాల పుస్తకాలను చదవడం ద్వారా అపారమైన విజ్ఞానాన్ని పొందవచ్చని, విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందిస్తుందని, పుస్తక పఠనం ద్వారా ఏకాగ్రత, సహనం మరియు జ్ఞాపకశక్తి పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు ఈ క్రమంలో 14 నవంబర్ నుండి 20 వరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థలో నిర్వహించినటువంటి 59వ జిల్లా స్థాయి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నిర్వహించినటువంటి పాటల పోటీలలో పాఠశాలకు చెందినటువంటి ఎ.అభిరామ్, 10వ తరగతిఅత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ప్రథమ స్థానంతో పాటు జ్ఞాపకను కైవసం చేసుకున్నాడని హర్షం వ్యక్తం చేశారు విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి భవిష్యత్తులో నిర్వహించబోయే మరిన్ని పోటీలలో అద్భుతమైన ప్రదర్శనతో జిల్లా కీర్తిని వ్యాపింప చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

కాటారం నియోజకవర్గ సాధనకు ఉద్యమించాలి: పూల్ సింగ్ నాయక్



మహదేవపూర్ మండల ప్రతినిధి 28 నవంబర్ ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ డీలిమిటేషన్‌తో కాటారం డివిజన్ రెండు ముక్కలయ్యే ప్రమాదం ఉందని కుల సంఘాల జాయింట్ ఆక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ పూల్ సింగ్ నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. కాటారం, మహాదేవపూర్, మల్హర్‌రావు మండలాలను భూపాలపల్లి నియోజకవర్గంలో, మహాముత్తారం, పలిమెల మండలాలను ఏటూరునాగారం నియోజకవర్గంలో కలిపే అవకాశం ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. కాటారం ప్రాంతానికి ప్రత్యేక నియోజకవర్గం సాధించేందుకు పార్టీలకతీతంగా ప్రజలంతా ఉద్యమించాలన్నారు.

మారుమూల ప్రాంతంపై డీఐజీ ప్రత్యేక దృష్టి.. మహాముత్తారం పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ!

అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచాలి -- కాళేశ్వరం జోన్--× డీఐజీ అంబర్ కిషోర్ ఝా

ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలి.. బాధితులకు తక్షణ న్యాయం అందించాలి



మహదేవపూర్ మండల ప్రతినిధి 28 నవంబర్ ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ నిమారుమూల ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, సరిహద్దుల గుండా జరిగే అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కాళేశ్వరం జోన్--× డీఐజీ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించారు.

స్టేషన్ నిర్వహణపై ప్రత్యేక పరిశీలన

ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన డీఐజీ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను క్రమపద్ధతిలో భద్రపరచాలని, స్టేషన్‌లో ఏ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. అన్ని రికార్డులను పద్ధతి ప్రకారం నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యం లేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఎస్ఐ, స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ సిబ్బందితో మాట్లాడి కేసుల వివరాల ఆన్‌లైన్ నమోదు, రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు.

సరిహద్దు ప్రాంతాలపై నిఘా పెంచాలి

మహాముత్తారం పోలీస్ స్టేషన్ పరిధి మారుమూల ప్రాంతం కావడంతో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని డీఐజీ సూచించారు. గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులు, నేరాల నమోదు, శాంతిభద్రతల అంశాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా సరిహద్దుల గుండా జరిగే అక్రమ రవాణా, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి, వాటిని అరికట్టేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ప్రజలకు అందుబాటులో పోలీస్ సేవలు ఉండాలి

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బాధితుల సమస్యలను ఓపికగా విని సత్వర న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని డీఐజీ స్పష్టం చేశారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్‌షీటర్ల ఇళ్లను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ వారి కదలికలపై నిఘా కొనసాగించాలని సూచించారు. ప్రజల భద్రతే

ప్రధాన లక్ష్యంగా పోలీసులు విధులు నిర్వహించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడకుండా ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని డీఐజీ అంబర్ కిషోర్ ఝా అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఒకప్పుడు రోల్ మోడల్.. ఇప్పుడు విమర్శలా?.. సెగ్గెం రాజేష్



మంథని, నవంబర్ 28 (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): మంథని నియోజకవర్గంలో ప్రోటోకాల్, శిలాఫలకాల అంశంపై రాజకీయ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేస్తున్న విమర్శలకు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్ ఘాటుగా స్పందించారు. మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పుట్ట మధుకర్ ప్రోటోకాల్, శిలాఫలకాల గురించి మాట్లాడే ముందు ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో జరిగిన పరిణామాలను గుర్తు చేసుకోవాలని రాజేష్ సూచించారు. అప్పట్లో గాంధీ చౌక్‌లో వర్తక సంఘం అధ్యక్షుడిగా ఉన్న ఓడ్నాల శ్రీనివాస్ పేరును శిలాఫలకంపై ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. గతంలో ప్రోటోకాల్‌ను పట్టించుకోని వారు ఇప్పుడు అదే అంశాన్ని ప్రస్తావించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. బీసీల సంక్షేమం గురించి మాట్లాడుతున్న పుట్ట మధుకర్ గతంలో ఆ వర్గాల పట్ల వ్యవహరించిన తీరును కూడా గుర్తు చేసుకోవాలన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, అభివృద్ధి కార్యక్రమాలను పక్కనపెట్టి వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులకు సహకరించాలని సూచించారు.

వంశీకృష్ణ గత వ్యాఖ్యల వీడియో ప్రదర్శన

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గతంలో మంత్రి శ్రీధర్ బాబును తన రోల్ మోడల్‌గా అభివర్ణించిన వీడియోను సమావేశంలో విలేకరులకు ప్రదర్శించారు. 2004 ఎన్నికల సమయంలో తొలిసారిగా శ్రీధర్ బాబును కలిశానని, అప్పటి నుంచి ఆయనను ఆదర్శంగా భావిస్తున్నానని, ఆయన నాయకత్వంలో పనిచేసే అవకాశం రావడం గర్వంగా ఉందని వంశీకృష్ణ గతంలో చేసిన వ్యాఖ్యలను గుర్తుచేశారు. ఒకప్పుడు రోల్ మోడల్‌గా అభివర్ణించిన నాయకుడిపై ఇప్పుడు విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. గత వ్యాఖ్యలకు, ప్రస్తుత వైఖరికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. దీక్షలో ఉన్న ఎంపీ వంశీకృష్ణ అనవసర వివాదాలకు దూరంగా ఉండి, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణను ఉద్దేశించి 'దళిత నాయకుడు కాదు.. ధనిక నాయకుడు' అంటూ సెగ్గెం రాజేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. దళితులు, నేతకాని సామాజిక వర్గాల సంక్షేమం గురించి మాట్లాడే ముందు ఎంపీగా ఆయా వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని వివరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి మంత్రి శ్రీధర్ బాబు సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్నారని, పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని అన్నారు. ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ పార్టీ పెద్దలు తీవ్రంగా పరిగణించి ఎంపీ గడ్డం వంశీకృష్ణపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైతే తన వాదనను ప్రజల ముందుకు తీసుకెళ్తానని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో మంథని మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని రాకేష్, మండల అధికార ప్రతినిధి తోకల మల్లేష్, మాజీ సర్పంచ్ కల్వల రాజేష్, పార్టీ డివిజన్ అధికార ప్రతినిధి రాజు, పార్టీ నాయకులు అక్కపాక సంపత్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలే సమాజ అభ్యున్నతికి మార్గదర్శకాలు.. సర్పంచ్ సంధ్య - బానేష్



మంథని, 28 నవంబర్ (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) : సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించి, విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని భోగి మల్లేశం సూచించారు. గుంజపడుగు గ్రామంలో మహాత్మా జ్యోతిబాపూలే 136వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు దేవల విజయ్ కుమార్, భోగ తిరుపతి, భోగి విజయ్, కాజీపేట సాగర్, అక్కపాక శేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబాపూలే సేవలను, సమాజ మార్పు కోసం ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ నివాళు లర్పించారు. అనంతరం భోగి మల్లేశం మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే వంటి మహనీయులు చూపిన మార్గం సమాజానికి ఎప్పటికీ ఆదర్శప్రాయమని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, విద్యాభివృద్ధి, సమానత్వం కోసం వారు చేసిన పోరాటాలను నేటి తరాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహనీయుల ఆశయాలను కేవలం జయంతి, వర్ధంతి కార్యక్రమాలకే పరిమితం చేయకుండా నిత్యజీవితంలో ఆచరించాలని సూచించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ కుల, మత, రాజకీయ భేదాలకు అతీతంగా ఐకమత్యంతో ముందుకు సాగుతూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామంలో సామాజిక ఐక్యతను పెంపొందించడంతో పాటు విద్య, అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించినప్పుడే సమాజంలో ఆశించిన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంధ్య, ఉప సర్పంచ్ లక్ష్మి, వార్డు సభ్యులు దేవరకొండ పోచం, దొడ్డిపట్ల శంకర్, బండి ఓదెలు, భోగి సంపత్, దేవన లక్ష్మి, భోగి రాజేశ్వరి, గ్రామ కార్యదర్శి సతీష్, వ్యవసాయ అధికారి మురళి పాల్గొన్నారు. అలాగే వివిధ సంఘాల నాయకులు ఉదరి శంకర్, బొల్లి శంకర్, సాధుల లక్ష్మయ్య, కండే రమేష్, ఊదరి ఓదెలు, దండవేన బానేష్, ఎలుక సదానందం, భోగి మదనయ్య, దేవల ప్రసాద్, ఇందారపు మల్లయ్య, మబ్బు బానయ్యతో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రతి భ కనబర్చిన విద్యార్థులు.



నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 8 (ఆర్ టీ ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) జనవిజ్ఞాన వేదిక తెలంగాణ వా రి ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో నారాయణపేట జిల్లా స్థాయిలో నిర్వహించిన చె కుముకి టాలెంట్ టెస్టులో తెలు గు మీడియం ప్రభుత్వ పాఠశాల ల విభాగంలో జిల్లాస్థాయిలో ద్వి తీయ స్థానాన్ని కైవసం చేసుకు న్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా ల రెనివట్ల విద్యార్థులు.జిల్లా కేం ద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి డా.గోవింద రాజుల గారి చేతుల మీదుగా ప్రసంశ ప త్రం అందుకున్న విద్యార్థులు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రాజు నాయక్ జిల్లా స్థాయి చెకుముకి పోటీలో పాల్గొ న్న విద్యార్థులు వీరేష్, మోహన్, శివపల్లవి మరియు పాఠశాల సై న్సు ఉపాధ్యాయులు సాయి కు మార్ ను అభినందించారు.

పగిడిమర్రి గ్రామంలో జొన్న పంటలో సమగ్ర పోషక యాజ మా న్యంపై రైతులకు శిక్షణ.



నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 8 (ఆర్.టి.ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)నారాయణపేట జిల్లా, ఊట్కూర్ మండలం పాగిడిమర్రి గ్రామంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం నారాయణపేట ఆధ్వర్యంలో జొ న్న పంటలో సమగ్ర పోషకయాజ మాన్య పద్ధతులపై రైతులకు శిక్ష ణ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల నారాయణపేట ద్వారా గ్రామ రైతులకు పంపిణీ చేసిన సి ఎస్ వి 41 జొన్న రకం సాగు చేస్తున్న రైతులతో పాటు గ్రామం లోని ఇతర రైతులకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నారాయణ పేట సమన్వయకర్త డా. ఈటెల సత్యనారాయణ మాట్లాడుతూ, జొన్న పంట సాగులో విత్తన ఎం పిక, విత్తే సమయం, సరైన మొ క్కల సాంద్రత, కలుపు నివారణ, ఎరువుల వినియోగం, తెగుళ్లు పురుగుల నివారణ, పంట కోత వరకు అనుసరించాల్సిన సమగ్ర సాగు పద్ధతుల (ప్యాకేజీ ఆఫ్ ప్రా క్టీసెస్) గురించి రైతులకు వివరిం చారు. అలాగే నేల ఆరోగ్య పరిర క్షణలో భాగంగా భూ సార పరీక్ష లు చేయించుకొని నేలలోని పోష కాల స్థాయిని బట్టి ఎరువులను సమతుల్యంగా వినియోగించాల ని సూచించారు. పచ్చిరొట్ట ఎరు వుల పంటలైన జీలుగ, జనుము వంటి పంటలను సాగు చేసి నేల లో సేంద్రియ పదార్థాన్ని పెంచుకో వాలని, పెసర, మినుము వంటి పప్పుధాన్యపంటలను పంటమా ర్పిడిలో భాగంగా సాగు చేయడం ద్వారా నేల సారాన్ని పెంపొందిం చుకోవచ్చని తెలిపారు. పంట కో త అనంతరం మిగిలిన పంట అ వశేషాలను కాల్చకుండా నేలలో కలిపి నేల పై పొర ఆరోగ్యాన్ని, సూక్ష్మజీవుల కార్యకలాపాలను కాపాడుకోవాలని రైతులకు సూ చించారు.ప్రస్తుత ఎల్‌నినో ప్రభా వంతో ఏర్పడుతున్న వాతావర ణ పరిస్థితులను దృష్టిలో ఉంచు కొని రైతులు నీటి లభ్యత,వర్షపా తం పరిస్థితులకు అనుగుణంగా పంటల వైవిధ్యీకరణను చేపట్టా లని, తక్కువ నీటితో సాగు చే య గల పంటలను ఎంచుకోవ డం ద్వారా వ్యవసాయంలో న ష్టాలను తగ్గించుకోవచ్చని డా. సత్యనారాయణ వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా జొ న్న సాగులో శాస్త్రీయ పద్ధతులు, నేల ఆరోగ్య పరిరక్షణ, సమతు ల్య పోషక యాజమాన్యం వాతా వరణ మార్పులకు అనుగుణమై న వ్యవసాయ పద్ధతులపై రైతు లకు అవగాహన కల్పించారు.శి క్షణ అనంతరం పాగిడిమర్రి గ్రా మానికి చెందిన రైతు కాశీమ్ సా గు చేస్తున్న జొన్న పంటను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పంట లో కాండం తొలుచు పురుగు ఆ శించినట్లు గుర్తించి, దాని నివార ణకు చేపట్టాల్సిన సమగ్ర చీడపీ డల యాజమాన్య చర్యలను రై తుకు వివరించారు. ఈ శిక్షణ కా ర్యక్రమంలో మండలవ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి రేతిక, గ్రామ స ర్పంచ్ జాఫర్ తదితరులు పాల్గొ ని రైతులకు పలు సూచనలు చే శారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా ప్రతి ఒక్కరికి అవగాహన క ల్పించాలని,

జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను తెలిపారు.



నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 8 (ఆర్ టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)శనివారం వీడియో కాన్ఫరెన్స్ హా ల్లో నార్కోటిక్స్ పై సమావేశం ని ర్వహించారు. జిల్లాలోని కర్ణాటక బార్డర్ ప్రాంతంలో మత్తు పదార్థా ల రవాణా అరికట్టడంపై చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వి నియోగం వల్ల జరిగే అనర్థాల గు రించి టీచర్లు అవగాహన కల్పిం చాలన్నారు.ఈ నెలలో 9కన్యూ మర్ కేసులు నమోదయ్యాయని పోలీస్ అధికారులు అదనపుకలె క్టర్కు తెలిపారు. ఎక్సైజ్ పోలీస్ శాఖ సమన్వయంచేసుకొనిముం దుకెళ్లాలన్నారు. పాఠశాలలో ప్ర తి క్లాసులో ఒక టీం పెడుతున్నా మని డీఈవో కార్యాలయ అధికా రి వివరించారు. పాఠశాల లో క్యాంపులు ఏర్పాటు చేసే విద్యా ర్థిని విద్యార్థులకు అవగాహన క ల్పిస్తున్నట్లు తెలిపారు.వైద్యశాఖ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇస్తున్న ట్లు అధికారి తెలిపారు. ఇంటర్మీ డియట్ కళాశాలలో అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ ఆ దేశించారు. ఈ సమావేశంలో ఎ క్సైజ్ అధికారి శంకర్ డి ఐ ఇ ఓ సుదర్శన్ రావు ఏ ఎం వి ఐ గౌత మ్ రాజ్ డిప్యూటీ డిఎంహెచ్వో సిద్ధప్ప ఎస్సై గాయత్రి డి పి ఆర్ ఓ రషీద్,రాజేంద్ర కుమార్ ఎంఏ ఓ బాల దినకర్ తదితరులు పా ల్గొన్నారు.

ప్రజా గర్జన ను జయప్రదం చే యండి.

రాములు, అంజి అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు....



నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 8 (ఆర్ టీ ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) నారాయణపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో అరుణోద య సంస్కృతిక సమాఖ్య జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం జిల్లా అధ్యక్షుడు రా ములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్య దర్శులు రాములు, అంజి మాట్లా డుతూ డిసెంబర్ 29 న ప్రజాగర్జ న కార్యక్రమం హైదరాబాదు లో ఉంటుంది. దేశంలో ప్రజా వ్యతిరే క విధానాలు, ప్రపంచీకరణ,ప్రైవే టీకరణ ను చాలా వేగవంతంగా అమలు చేసి ప్రజా ఆస్తులను ప్రై వేటు కార్పొరేట్ శక్తులకు అమ్ము తున్నారు. దీంతో పేద ప్రజల కు ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థలు రో జు రోజుకు దూరం అవుతున్నా యి.దీంతో ప్రవేట్ సంస్థలు ప్రజ లపై తమకిష్టం వచ్చినట్లు భారా లు మోపుతున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు రోజు రోజు కు పెరిగిపోతున్నాయి. స్వేచ్ఛ మా ర్కెట్ పేరుతో ప్రైవేట్ పెట్టుబడి దారీ సంస్థలు తాము తయారు చేసిన వస్తువుల ధరలు పెంచిన ప్రభుత్వం నోరు మెదపడం లేదు. పేద ప్రజానీకానికి రోజువారీ బత కడం భారంగా మారింది. దీనికి తోడు ప్రభుత్వాలు కార్పొరేట్ పె ట్టుబడిదారులకే అనుకూలమైన చట్టాలు తీసుకొస్తున్నారు. ప్రత్య క్షంగా పరోక్షంగా పెట్టుబడుదారు ల ఆస్తులు పెరగడానికి నేటిప్రభు త్వాలు తీవ్రంగా ప్రయత్నం చేస్తు న్నాయి. దీంతో దేశంలోతీవ్రమైన ఆర్థిక అసమానతలు ఏర్పడుతు న్నాయి. దేశంలో పేదరికం దారి ద్రం నిరుద్యోగం రోజురోజుకు పె రిగిపోతున్నది. దేశంలో ఓటు చో రీ, నోట్ చోరీ, జిందగీ చోరీ జరు గుతున్నది. కార్పొరేట్ కబంధహ స్తాల నుండి భారతదేశాన్ని కాపా డాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నది.అందుకే హైదరాబాద్ లో డిసెంబర్ 29న ప్రజా గర్జన ఉం టుంది. దీనికి కళాకారులు, ప్రజ లు, ప్రజాస్వానికి వాదులు అత్య ధిక సంఖ్యలో పాల్గొని ప్రజా గర్జ న జయప్రదం చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో అరుణోజ జి ల్లా నాయకులు రాజు,మాస్ లైన్ జిల్లా నాయకులు కాశీనాథ్ పా ల్గొన్నారు.

కాకతీయ పాఠశాలలో కనువిందు చేసిన ఫుడ్ ఫెస్టివల్



మంథని, 28 నవంబర్ (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) : పట్టణంలోని కాకతీయ పాఠశాలలో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు ఆహార సంస్కృతి, సంప్రదాయ వంటకాల ప్రాధాన్యతను తెలియజేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఫుడ్ ఫెస్టివల్‌లో విద్యార్థులు తల్లిదండ్రుల సహకారంతో వివిధ రకాల వంటకాలను తయారుచేసి ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. తెలంగాణ సంప్రదాయ వంటకాలైన సర్వపిండి, సకినాలు, గారెలు, పులిహోర, పచ్చళ్లు, పాయసంతో పాటు పలు ఆధునిక వంటకాలను ప్రదర్శించారు. ప్రతి స్టాల్ వద్ద విద్యార్థులు వంటకాల తయారీ విధానం, వాటిలోని పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలను వివరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వ్యాపార నిర్వహణలో ప్రాథమిక మెళకువలు, లెక్కలు, సమాచార నైపుణ్యాలు, సమిష్టిగా పనిచేసే లక్షణాలు అలవడే అవకాశం కలిగింది. స్వయంగా స్టాల్స్ నిర్వహించడం, వినియోగదారులతో మాట్లాడటం, వంటకాలకు ధర నిర్ణయించడం వంటి అంశాలు విద్యార్థులకు ఆచరణాత్మక అనుభవాన్ని అందించాయి. తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని వంటకాలను రుచి చూస్తూ విద్యార్థులను ప్రోత్సహించారు. పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, చదువుతో పాటు ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. సంప్రదాయ ఆహార సంస్కృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని, ఫాస్ట్‌ఫుడ్‌కు దూరంగా ఉంటూ ఇంటి భోజనం, సంప్రదాయ వంటకాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఫుడ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉత్తమ స్టాల్స్‌ను ఎంపిక చేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



తప్పు చేయలేదు.. నిరూపిస్తే దేనికైనా సిద్ధం!

నా వ్యక్తిత్వం. నడవడిక మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు తెలుసు: ఆలపాటి రాజేంద్రప్రసాద్



అశ్వరావుపేట ఆర్సి/ నవంబర్ 28(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): తన వ్యక్తిత్వంపై సోషల్ మీడియా వేదికగా కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తెలంగాణ ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆలపాటి రాజేంద్రప్రసాద్ తీవ్రంగా ఖండించారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, తప్పు చేసినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని ఆయన స్పష్టంచేశారు.హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర



పామ్ ఆయిల్ గ్రోయర్స్ ఆత్మీయ సమావేశంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న ప్రతి రైతు సంతోషంగా ఉండాలన్నదే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని, ఇందుకోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నానని తెలిపారు. తన వ్యక్తిత్వం, నడవడిక గురించి కొందరు సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి విమర్శకు, ప్రతి ఆరోపణకు తాను స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. తాను ఎలాంటి వ్యక్తినో, తన క్యారెక్టర్ ఏమిటో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు బాగా తెలుసని పేర్కొన్నారు.దేవుడు ఉన్నాడని, అసత్య ప్రచారాలు చేసేవారి వ్యవహారాలను ఆయనే చూసుకుంటాడని వ్యాఖ్యానించారు. ఆయిల్ ఫామ్ రైతుల సంక్షేమమే తనకు ముఖ్యమని, రైతుల ప్రయోజనాల కోసం ఎప్పుడూ ముందుంటానని ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

చొప్పదండి మున్సిపల్ సాధారణ సమావేశం.. 10 ఎజెండా అంశాలపై చర్చ, 9 అంశాలకు ఆమోదం



చొప్పదండి మండలం, నవంబర్ 28 (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్):చొప్పదండి మున్సిపాలిటీ సాధారణ కౌన్సిల్ సమావేశం శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు హాజరయ్యారు. సమావేశంలో పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలు, ఆయా వార్డుల్లో నెలకొన్న ప్రజా సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై చర్చించారు. మొత్తం 10 ఎజెండా అంశాలను సమావేశంలో ప్రవేశపెట్టి కౌన్సిల్ సభ్యుల అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నారు. వాటిలో 9 ఎజెండా అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ప్రజలకు అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, అన్ని వార్డులకు సమానంగా అభివృద్ధి కార్యక్రమాలు అందేలా కృషి చేయాలని చైర్‌పర్సన్ సరిత పేర్కొన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కౌన్సిల్ కట్టుబడి ఉందని తెలిపారు. సమావేశంలో చర్చించిన అంశాలపై సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు చేపట్టి, పనుల అమలులో నాణ్యత, పారదర్శకత పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. పట్టణ అభివృద్ధే లక్ష్యంగా కౌన్సిల్ సభ్యులు, అధికారులు సమిష్టిగా ముందుకు సాగాలని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది.

రెవెన్యూ,గిరిజనులకు మధ్య భూ వివాదం

17.మంది గిరిజనులు అరెస్టు పోలీస్ స్టేషన్ కి తరలింపు కేసు నమోదు

సుమారు 12 ఎకరాల భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు

సత్తుపల్లి అర్సీ /నవంబర్ 28(ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం -- కొమరం భీమ్ గ్రామాలు రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 40 లో.140. ఎకరాలు ప్రభుత్వ భూమి ఉండగా 40 ఏళ్ల క్రితం 121 ఎకరాల ప్రభుత్వ భూమిని గిరిజనుల సొసైటీ కి ప్రభుత్వం కేటాయించగా 40 ఏళ్లుగా గిరిజన సొసైటీ సభ్యులు భూమిని సాగు చేసుకుంటున్నారు.సొసైటీ భూమికి ఆనుకొని ఉన్న మరో 20.ఎకరాలు భూమి రెవెన్యూ భూమి అంటూ రెవెన్యూ అధికారులు శనివారం ఉదయం స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించగా రెవిన్యూ, పోలీస్, గిరిజనులకు మధ్య తీవ్ర వివాదం చోటుచేసుకుంది. మిగిలిన సర్వే నెంబర్ 40.లోని 20 ఎకరాల ప్రభుత్వ భూమిలోని గిరిజనులు ఇప్పటికే 6.ఎకరాలు భూమిలో ఇళ్లు నిర్మించుకొని జీవిస్తున్నారు. భూ సర్వే అనంతరం సుమారు 12.ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని కంచె వేసేందుకు





రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టగా 40 ఏళ్లుగా గిరిజనులు సాగు చేసుకుంటున్న భూమిలోకి రెవెన్యూ అధికారులు ఎలా వస్తారు. అంటూ కొందరు గిరిజనులు గ్రామస్తులు అడ్డుకోవడంతో ఆ ప్రాంతంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో రెవిన్యూ అధికారులు జేసీబీ లు, సిబ్బందితో అక్కడికి చేరుకుని కంచె వేసే పనులను ప్రారంభించగా గిరిజనులు అడ్డుకోవడంతో సత్తుపల్లి పోలీసులు భారీగా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళనకారులను శాంతింప జేసే ప్రయత్నం చేసినప్పటికీ, పనులను అడ్డుకునేందుకు ప్రయత్నించిన 17.మంది గిరిజనులు,గ్రామస్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.సత్తుపల్లి మండలం గంగారం కొమరం భీం గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 40,లోని భూముల యాజమాన్య హక్కుల విషయంలో గత కొన్నేళ్లుగా భూమి వివాదాలు కొనసాగుతున్నాయి. ఒకవైపు 40.సర్వే ప్రభుత్వ భూములని రెవెన్యూ అధికారులు చెబుతుండగా, మరోవైపు గిరిజన సొసైటీకి చెందిన భూములని స్థానికులు వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వివాదానికి కారణమైన 12 ఎకరాల భూమికి సంబంధించిన అసలు రెవెన్యూ రికార్డులు, పాత పట్టాలు, సొసైటీ హక్కులపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను బహిర్గతం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. బలవంతపు చర్యలు మానుకుని, ఇరువర్గాల సమక్షంలో పారదర్శకంగా భూ సర్వే నిర్వహించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు పోలీస్ అధికారులు సహకారంతో 40సర్వే నెంబర్లు మిగిలి ఉన్న సుమారు 12 ఎకరాల భూమికి పెన్సింగ్ ఏర్పాటు చేశారు. రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన 12 ఎకరాల భూమిలోకి గిరిజనులు గిరిజన ఇతరులు చొరబడే ప్రయత్నం చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని రెవిన్యూ అధికారులు స్థానిక గిరిజనులు గిరిజన ఇతరులను హెచ్చరించారు దీంతో వివాదం కొంతమేరకు సద్దుమణిగింది.

కొత్తపల్లిన్యూ లో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' ప్రారంభం.. ఆన్‌లైన్ నమోదుకు తరలివచ్చిన గ్రామస్తులు...



ధర్మారం, నవంబర్ 28 (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్):మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ పథకంలో పేరు నమోదు చేసుకోవడానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పంచాయతీ కార్యాలయానికి తరలివచ్చారు. లబ్ధిదారులు తమ కుటుంబ పెద్ద రేషన్ కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ మరియు ఇంటి పన్ను రసీదు వంటి అవసరమైన పత్రాలను తీసుకురాగా, సిబ్బంది వాటిని పరిశీలించి ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేశారు. గ్రామస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందాల మల్లేశం, గ్రామ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ

ప్రజలు, పోలీస్ సిబ్బంది సౌకర్యార్థం నూతన నిర్మాణం



మహాదేవపూర్: మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా నిర్మించనున్న సామూహిక మరుగుదొడ్ల సముదాయానికి శనివారం భూమి పూజ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ హసీనా బాను అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.పోలీస్ స్టేషన్‌కు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలతో పాటు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి సౌకర్యవంతంగా ఉండేలా ఈ మరుగుదొడ్ల సముదాయాన్ని నిర్మిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో భాగంగా ఈ నిర్మాణ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాంబమూర్తి, ఏఎస్ఐ, గ్రామ కార్యదర్శి కల్పన, మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, ఏఎంసీ డైరెక్టర్ ఇర్షాద్ భాయ్, పాలకవర్గ సభ్యులు అప్రార్ ఖురేషి, చిర్లవంచ చంద్రశేఖర్, గడ్డం స్వామి, మొహమ్మద్ బిన్ అలీ, కొండపల్లి రాములు, పూసల హరీష్, ఏఈ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవళిక, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక దీక్షా దివస్



హనుమకొండ జిల్లా, ఎల్కతుర్తి, నవంబర్ 28 (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన చారిత్రాత్మక ఉద్యమ పోరాటాన్ని, ఉద్యమకారుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించనున్న దీక్షా దివస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్ పిలుపునిచ్చారు. హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సాగించిన అలుపెరుగని పోరాటం, చేపట్టిన ఉద్యమ కార్యాచరణ తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. కోట్లాది తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు ఆయన చేసిన పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం అనేది కేవలం ఒక ప్రాంతీయ పోరాటం మాత్రమే కాదని, అది ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమానం, స్వరాష్ట్ర ఆకాంక్షలకు ప్రతీక అని అన్నారు. విద్యార్థులు, యువత, ఉద్యోగులు, మహిళలు, ప్రజాసంఘాలు, తెలంగాణ ఉద్యమకారులు చేసిన పోరాటాలు, ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని తెలిపారు. ఈ నేపథ్యంలో నవంబర్ 29 ఆదివారం సాయంత్రం కరీంనగర్ జిల్లా అలుగునూరులో నిర్వహించనున్న దీక్షా దివస్ భారీ బహిరంగ సభకు ఎల్కతుర్తి మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సభా వేదికపై కేటీఆర్ ప్రసంగం సాయంత్రం 4:45 గంటలకు ప్రారంభం కానున్నందున మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు ముందస్తు ఏర్పాట్లు చేసుకొని సమయానికి సభా ప్రాంగణానికి చేరుకోవాలని సూచించారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను, ఉద్యమ నాయకుల పోరాట పటిమను, అమరవీరుల త్యాగాలను స్మరించుకునే ఈ దీక్షా దివస్ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు, తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిట్టల మహేందర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: శ్రీపతి రవీందర్ గౌడ్, తంగెడ మహేందర్, గొల్లే మహేందర్, ఏల్తూరి స్వామి, మునిగడప శేషగిరి, తంగేడ నగేష్, కడారి రాజు, గోడిశాల వినయ్ కుమార్ గౌడ్, గుండేటి సతీష్ నేత, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, జూపాక జగ్గన్, మాట్ల లింగయ్య, మేకల సుదర్శన్, హింగే భాస్కర్, బోల్ల శ్రీను, శ్రీపతి సంపత్, గొలిపెల్లి రవి, ఈర సునీల్, బొజ్జ నవీన్, అంబాల కార్తీక్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకులకు బీఆర్ఎస్ నాయకుల ఘన నివాళులు

బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి.. అండగా ఉంటామని భరోసా





పరిగి నియోజకవర్గం, నవంబర్ 28 (ఆర్ టి ఐ ఎక్స్‌ప్రెస్):చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన పరిగి నియోజకవర్గంలోని సయ్యద్‌పల్లి గ్రామానికి చెందిన యువకులు గౌతమ్, వంశీలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మృతుల భౌతిక కాయాలను సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిన్న వయసులోనే యువకులు ప్రాణాలు కోల్పోవడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపిందని, వారి మరణం తీరని లోటని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. అవసరమైన సమయంలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. యువకుల అకాల మరణం సయ్యద్‌పల్లి గ్రామ ప్రజలను, బంధుమిత్రులను తీవ్రంగా కలచివేసిందని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని నాయకులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, వెంకటయ్య, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, జాఫర్, రాములు తదితర నాయకులు పాల్గొని మృతులకు నివాళులర్పించారు. బాధిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

కేసీఆర్ దీక్షతోనే తెలంగాణరాష్ట్రం.

బఫ్రెయిన్ ఎన్నారై బీఆర్ఎస్ అధ్వర్యంలో అండాలస్ గార్డెన్‌లో దీక్షాదివస్ ఘనంగా నిర్వహించారు .



జగిత్యాల జిల్లా /మెట్ పల్లి నవంబర్ 28 ఆర్టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్.దఈ సందర్భంగా బీఆర్ఎస్ శాఖ అధ్యక్షులు సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు వెంకటేష్ బొలిశెట్టి మాట్లాడుతూ 2009 నవంబర్ 29న తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో కేసీఆర్ తలపెట్టిన అమరణనిరాహారా దీక్ష తెలంగాణరాష్ట్ర ఏర్పాటుకు ఒక కీలక ఘట్టమని పేర్కొన్నారు అందుకే ఆరోజును దీక్షా దివస్ గా జరుపుకుంటున్నామని తెలిపారు . ముక్యంగా దేశ చరిత్రలో ఏ రాజకీయనాయకుడు గెలువనన్ని సార్లు ఎన్నికలు గెలిచినటువంటి వ్యక్తి కేసీఆర్ ఎన్ని అవమానాలు ,ఎన్ని అవహేళనలు ,నిందలు ,విమర్శలు ఎన్ని వచ్చిన ఉద్యమ కాడని దించని నాయకులు కేసీఆర్ 14 సంవత్సరాలు ఉద్యమాన్ని నడిపి 60 సంవత్సరాల కళలను నిజం చేసినటువంటి నాయకులు . 10 సంవత్సరాలు తెలంగాణారాష్ట్రానికి తోలి ముఖ్యమంత్రిగా సేవలందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపి ప్రజలకు మెరుగైన సంక్షేమ ఫలాలను అందించారు . 2001లో పార్టీ పెట్టి తెలంగాణరాష్ట్రం కొరకు రాజీనామాలు ప్రకటించినప్పుడు , రాజీలేనిపోరాటం చేసినప్పుడు , అమరణనిరాహార దీక్ష చేస్తున్నప్పుడు మీరంతా ఎక్కడున్నారు . కేసీఆర్ తో పాటు ఉద్యమంలో అడుగువేసినవారా , జై తెలంగాణ అనిముందుకు వచ్చినవారా కనీసం అయన ప్రక్కన కూర్చున్నవారా . మీరు అనుభవించుతున్నటువంటి పదవులు కేసీఆర్ గారి పోరాట ఫలితమే కదా . అలంటి కాంగ్రెస్ నాయకులు ఈరోజు కేసీఆర్ గారి చావును కోరుకుంటున్నారు అంటే ఎంత నీచాతినీచం ఆలా మాట్లాడితే సంస్కరం అంటారా మీరు ఇంకా ఎన్ని రోజులు కేసీఆర్ మీద ఏడుస్తారు , ఇంకా ఎన్ని రోజులు రాజకీయం చేస్తారు ఇకనైనా మీరు పద్దతి మార్చుకొని కేసీఆర్ గారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా వున్నది . కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోనే ఆదర్శనంగా నిలిచాయి రోజు రోజుకు కేసీఆర్ పై అభిమానం వెల్లువెత్తున్నది కేసీఆర్ తిరిగి సిఎం కావాలనే ఆకాంక్ష రోజురోజుకు అందరిలోను బలపడుతున్నది . మొన్న వినాయకచవితి నిన్న బతుకమ్మ దసరా సంబరాల్లో పాటల రూపంలో కేసీఆర్ పై యువత అభిమానం ఎలా చాటుకున్నాదో మనం స్పష్టంగా చూసినం . 2023 లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అబద్దపు హామీలు ఇచ్చి ఆశలు చూపించి 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు ,420 హామీలు అమలు చేస్తామని అధికారం లోకి వచ్చి ప్రజలను నట్టేట ముంచింది . మూడేళ్ళ పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదు అందుకే కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో కోపం వున్నది . ప్రజల్లోనే కాదు సొంత పార్టీ కాంగ్రెస్ నాయకులే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన నచ్చక వ్యతిరేకిస్తున్నారు ప్రజలెవ్వరు సంతోసంగాలేరని .ఎప్పుడు ఎన్నికలు వచ్చిన తగిన గుణపాఠం చెప్పి చిత్తుగా ఓడించడానికి సిద్ధంగా వున్నారు . రాష్ట్రానికి భవిష్యత్ కేసీఆరే ముమ్మాటికి ఎన్నికలు వచ్చిన వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే . ఈ కార్యక్రమంలో ఎన్నారై బీఆర్ఎస్ అధ్యక్షులు సతీష్ కుమార్ , ఉపాధ్యక్షుడు బొలిశెట్టి వెంకటేష్ , జనరల్ సెక్రటరీలు అన్నారం సుమన్ ,కార్యదర్శులు ఉత్కం కిరణ్ గౌడ్ ,సంగేపు దేవన్న , మల్లెల ప్రమోద్ , సంకోజీ రాణాప్రతాప్ , కస్తూరి కిరణ్ , కొసరి సతీష్ , సాయన్న , పానుగంటి సహదేవ్ ,మల్లెల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్ లో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన బిజెపి నేతలు



మానకొండూరు నవంబర్ 28 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి మానకొండూరు మండల కేంద్రంలో బిజెపి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు అంబటి స్వామి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మియపురం లక్ష్మణచారి హాజరై మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో నెలకొన్న కుల వివక్ష, అంటరానితనం, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. మహిళా విద్యకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడని అన్నారు. తన జీవితాన్ని సమాజంలో విద్యా చైతన్యం, సమానత్వం, సామాజిక న్యాయం స్థాపన కోసం అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని విద్య, సామాజిక సమానత్వం, సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి భాష బోయిన ప్రదీప్ యాదవ్ ఉపాధ్యక్షులు మీసా రమణయ్య, నాయకులు సొన్నకుల శ్రీనివాస్,జిల్లెల రాజమౌళి, గాడిచర్ల భూమయ్య, కొమ్ము అనిల్, సందగిరి బలరాం, ఆరెపల్లి సునంద్ రామయ్య, పాణింద్ర, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంథని పట్టణ అభివృద్ధికి అనువైన ప్రభుత్వ భూములను గుర్తించాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష



మంథని, 28 నవంబర్ (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): మంథని పట్టణ అభివృద్ధి, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ భూములను గుర్తించి, వాటిని సద్వినియోగం చేసుకునేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం మంథని ఆర్డీఓ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి పట్టణ పరిధిలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములు, వాటి ప్రస్తుత వినియోగం, భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన స్థలాలపై సమీక్షించారు. అనంతరం ఏటీసీ, ఎస్ఏసీ పరిధిలోని ప్రభుత్వ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ కార్యాలయాలు, భవనాల నిర్మాణంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అనువైన స్థలాలను ముందుగానే గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వ భూముల విస్తీర్ణం, సరిహద్దులు, ప్రస్తుత వినియోగ వివరాలను రెవెన్యూ రికార్డులతో సరిపోల్చి సమగ్రంగా నివేదికలు రూపొందించాలని తెలిపారు. ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా నిరంతరం పర్యవేక్షించాలని, ఆక్రమణలు గుర్తిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు స్థలాలను ఎంపిక చేసేటప్పుడు రహదారి సౌకర్యం, ప్రజలకు అందుబాటు, భవిష్యత్తులో విస్తరణకు ఉన్న అవకాశాలను పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖల అవసరాలను సమన్వయం చేసుకుంటూ అందుబాటులో ఉన్న భూములను సమర్థవంతంగా వినియోగించుకునేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. భూముల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసి, పూర్తి వివరాలతో నివేదికలు సమర్పించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంథని ఆర్డీఓ సురేష్, తహసీల్దార్ ఆరిఫోద్దీన్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



మహదేవపూర్ మండల ప్రతినిధి 28 నవంబర్ ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఉన్న మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించిన అనంతరం జరిగిన కార్యక్రమంలో మహాదేవపూర్ మండల టి. యన్.జి.ఒ. సంఘ పబ్లిక్ సెక్రటరీ బి.అరుణ్ కుమార్ మాట్లాడుతూ బహుజన వర్గాల్లో మార్పు రావాలంటే విద్య ఒక్కటే మార్గమని దాని ద్వారా భావి భారత భవిష్యత్తు మారిపోతుందని పేదలకు విద్య అందినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుంద ని జ్యోతిరావు పూలే గారి గొప్ప విషయాల గురించి తెలియజేశారు ఇదే కార్యక్రమంలో మండల సర్పంచ్ ఫోరం ప్రధాన కార్యదర్శి చల్ల సమ్మిరెడ్డి గారు మాట్లాడుతూ ఈరోజు బహుజన వర్గాలు విద్యను అభ్యసిస్తున్నారంటే కేవలం అది మహాత్మా జ్యోతిరావు పూలే వల్లనే సాధ్యమైందని ప్రతి విషయం లో దేశ అభివృద్ధి కావాలంటే విద్య ప్రధాన ఆయుధమని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ టైపిస్ట్ చంద్రమౌళి, పసుల.శంకర్ నేత, శరత్,మమత,లోకుల తిరుపతి జూనియర్ అసిస్టెంట్,మచ్చ రమేష్ అటెండర్ ఆంజనేయులు, ఇంకా ఇతర విద్యావేత్తలు రాజకీయ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

పుస్తకాల ప్రపంచం నుంచి ప్రకృతి ఒడిలోకి.. విద్యార్థుల సందడి!

నీలాద్రీశ్వర ఆలయాన్ని సందర్శించిన విశ్వశాంతి విద్యార్థులు.. ఆటపాటలతో ఉల్లాసం



సత్తుపల్లి ఆర్సి/ నవంబర్ 28(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):నిత్యం చదువులతో బిజీగా గడిపే విద్యార్థులు విహారయాత్రలో భాగంగా ప్రకృతి ఒడిలో సేదతీరారు. పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య ఆటపాటలతో సందడి చేస్తూ ఆనందంగా గడిపారు.విశ్వశాంతి విద్యాలయానికి చెందిన విద్యార్థులు శనివారం పెనుబల్లి మండలంలోని అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న నీలాద్రీశ్వర ఆలయాన్ని



సందర్శించారు. ముందుగా ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాలను సందర్శిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, టగ్ ఆఫ్ వార్ తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. విద్యార్థుల ఆటపాటలు, నృత్యాలతో అటవీ ప్రాంతం సందడిగా మారింది. చదువుతో పాటు క్రీడలు, ప్రకృతితో మమేకం కావడం విద్యార్థుల మానసిక వికాసానికి, శారీరక దృఢత్వానికి దోహదపడుతుందని పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చొప్పదండిలో మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతి ఘనంగా నిర్వహణ.. నివాళులర్పించిన బీజేపీ నాయకులు





చొప్పదండి మండలం, నవంబర్ 28 (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్): చొప్పదండి పట్టణంలో మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతి కార్యక్రమాన్ని బీజేపీ ఓబీసీ మోర్చా చొప్పదండి పట్టణ అధ్యక్షుడు తిరుపతి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు ఫూలే చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు ఫూలే భారతదేశంలో సామాజిక సమానత్వం, విద్య, మహిళా సాధికారత, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. సమాజంలో నెలకొన్న కులవివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలు, సామాజిక అసమానతలను రూపుమాపేందుకు ఫూలే తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నమ్మిన ఆయన, మహిళలకు విద్య అందించేందుకు, వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు విశేష కృషి చేశారని గుర్తుచేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందాలనే ఆశయంతో ఆయన చేపట్టిన ఉద్యమాలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. మహాత్మా ఫూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని కులమతాలకు అతీతంగా సమానత్వం, సోదరభావం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలోని వివక్షతను తొలగించి, ప్రతి ఒక్కరికీ గౌరవం, సమాన హక్కులు కల్పించే సమాజ నిర్మాణానికి కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చిల్ల శ్రవణ్, జిట్ట మంగ కుమార్, చల్లా అనూష్ కుమార్ తదితరులు పాల్గొని మహాత్మా జ్యోతిరావు ఫూలే సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు.

దీక్ష దివస్ ను విజయవంతం చేయండి - పాకాల మహిపాల్ రెడ్డి అధ్యక్షులు భారత రాష్ట్ర సమితి

స్వరాష్ట్ర కలను నిర్దేశించిన రోజు దీక్ష దివస్



మానకొండూరు నవంబర్28 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి నవంబర్ 29న కరీంనగర్‌లో జరగనున్న దీక్షా దివస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి మండల ప్రజలకు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమ చరిత్రలో కీలక మలుపుగా నిలిచిందని మహిపాల్ రెడ్డి అన్నారు. కేసీఆర్ దీక్ష ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ప్రకటన చేయడం జరిగిందన్నారు. కేసీఆర్ చేపట్టిన దీక్షతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడిందని, అప్పటి పరిస్థితుల నేపథ్యంలో 2009 డిసెంబర్ 9న కేంద్ర హోంమంత్రి పి.చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించనున్నట్లు ప్రకటించారని గుర్తుచేశారు. నవంబర్ 29న ప్రారంభమైన దీక్ష డిసెంబర్ 9న కేంద్ర ప్రకటన వెలువడే వరకు సాగిన చారిత్రాత్మక పోరాటమన్నారు. ఆ తర్వాత కూడా ఎన్నో ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని వివరించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన త్యాగాన్ని, ఆనాటి ఉద్యమ స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తపై ఉందన్నారు. అందుకే ఈ నెల 29న నిర్వహించే దీక్షా దివస్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మహిపాల్ రెడ్డి కోరారు

ఆర్టిఐ తెలుగుదిన/మాసపత్రిక
RNI. APTEL/2018/76797
RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com
RTI EXPRESS ఎక్స్ ప్రెస్

ఆదివారం - 29-నవంబర్ - 2026

బాల్య వివాహాలను
నిర్మూలించండి బాలికల కలలకు రెక్కలు తొడగండి

ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం నవంబర్ 28 ఆర్ టీ ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బాల్య వివాహాలు సమాజ అభివృద్ధికి ఆటంకమని, వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి ేయాలని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.'యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వారి బాల్య వివాహ నిర్మూలన ప్రచార రథాన్ని ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు తన క్యాంపు కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చిన్న వయసులోనే వివాహాలు చేయడం వల్ల ఆడపిల్లల భవిష్యత్తు, విద్య, ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమూల గ్రామాలు, గిరిజన తండాల్లో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు మరియు చట్టపరమైన శిక్షలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. బాలికలకు స్వేచ్ఛ, సమానత్వం, అన్ని రంగాలలో అవకాశం ఇవ్వడం సుస్థిర అభివృద్ధిని సూచిస్తాయని అన్నారు. చిన్న వయసులోనే వివాహం చేయకుండా వారి ఎదుగుదలకు సహకరిస్తూ బాలికల కలలకు రెక్కల తొడగాలని ఆయన సూచించారు . ప్రభుత్వం అందించే వివిధ రకాల పథకాలను సద్వినియోగం చేసుకొని బాలలను చదివించాలని 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయడం ద్వారా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాలకు అర్హులు అవుతారని అన్నారు . బాలికల అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు గ్రామాల్లో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థను నియాడారు. ఈ కార్యక్రమంలో 'యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ రాజేష్, టీం సభ్యులు జ్యోతి మౌనిక, సిడిపిఓ విజయలక్ష్మి సమితి సింగారం గ్రామ సర్పంచ్ మాధవరావు లంక మల్లారం గ్రామ సర్పంచ్ రమేష్ సాంబాయిగూడెం గ్రామ సర్పంచ్ ఉషారాణి మండల అధ్యక్షులు తీరి నాని అంగన్వాడీ సూపర్వైజర్స్ ఉపసర్పంచులు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు,

బొమ్మ రెడ్డి పల్లి లో ఇందిరా కుటుంబ జీవిత పథకం ప్రారంభం

ఆన్ లైన్ నమోదు కు తరలివచ్చిన



ధర్మారం నవంబర్ 28(ఆర్.టి.ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు భీమా పథకం గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్. దార రాజ్ కుమార్, ఉప సర్పంచ్. సంకరి నరసయ్య గ్రామ కార్యదర్శి. మానస రెడ్డి, సమంతల కొమురయ్య, మరియు ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు

ఫూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ ఉద్యమించాలి!

కులవివక్ష, సామాజిక అసమానతల నిర్మూలనే మహాత్మా జ్యోతిరావు ఫూలేకు నిజమైన నివాళి





ఆసిఫాబాద్, జిల్లా నవంబర్ 28: ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ సమాజంలో కులవివక్ష, అంటరానితనం, అసమానతలు తొలగిపోయి ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, విద్యావకాశాలు కల్పించినప్పుడే మహాత్మా జ్యోతిరావు ఫూలే ఆశయాలకు నిజమైన గౌరవం లభిస్తుందని తెలంగాణ రక్షణ సేన నాయకులు పేర్కొన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో శనివారం మహాత్మా జ్యోతిరావు ఫూలే 136వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు కిర్మెళ్ళ వినోద్ చారి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు కిర్మెళ్ళ వినోద్ చారి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు ఫూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సామాజిక సంస్కర్త అని కొనియాడారు. సమాజంలో పాతుకుపోయిన కులవివక్ష, మూఢనమ్మకాలు, అంటరానితనం, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.మహిళలకు విద్య అందించడంతోపాటు బడుగు, బలహీన వర్గాలకు విద్య ద్వారానే సామాజిక చైతన్యం సాధ్యమవుతుందని ఫూలే నిరూపించారని పేర్కొన్నారు. విద్య, సమానత్వం, స్వాభిమానం, సామాజిక న్యాయం అనే సూత్రాలు సమాజ అభివృద్ధికి పునాదులని వివరించారు. నేటికీ సమాజంలో వివిధ రూపాల్లో కొనసాగుతున్న వివక్షను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.మహాత్మా జ్యోతిరావు ఫూలే వంటి మహనీయుల జీవిత చరిత్రను యువత తెలుసుకోవాలని, వారి ఆశయాలను భావితరాలకు అందించాలని సూచించారు. కేవలం వర్ధంతి, జయంతి కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా వారు చూపిన మార్గంలో నడుస్తూ సమాజ మార్పు కోసం కృషి చేయాలని కోరారు. ఫూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి నర్సింహుజోల సాయికుమార్, పేందూర్ ధర్మ, జిల్లా నాయకులు అబ్బు తాలిబ్, చాపిడే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గన్నీ బ్యాగులు సరఫరా చేయకపోవడం రైతులకు శాపంగా మారింది..!ధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై ప్రభుత్వం స్పందించి.రైతులను ఆదుకోవాలి

- మాజీ ఉప సర్పంచ్ భూక్యా చందు లాల్ డిమాండ్. .



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం నవంబర్ 28 ఆర్ టీ ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధిఅశ్వాపురం: వర్షాభావ పరిస్థితులతో ఇప్పటికే తీవ్రంగా నష్టపోయిన రైతులకు గన్నీ బ్యాగుల కొరత, ధాన్యం కొనుగోళ్లలో జాప్యం మరిన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాయని మాజీ ఉప సర్పంచ్ భూక్యా చందు లాల్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే గన్నీ బ్యాగులు సరఫరా చేసి, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పీఏసీఎస్ అధికారులు రైతుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఒక్కో ఎకరానికి అదనంగా సుమారు రూ.15 వేల వరకు నీటి తడుల కోసం ఖర్చు చేసినప్పటికీ, ఆశించిన 35 నుంచి 40 బస్తాల దిగుబడికి బదులుగా 18 నుంచి 20 బస్తాలు మాత్రమే దిగుబడి వస్తోందని తెలిపారు. పంట కోసి ధాన్యం విక్రయించేందుకు రైతులు సిద్ధంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వ కొనుగోళ్లలో జాప్యం కారణంగా దళారులు తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేస్తూ, తూకాల్లోనూ రైతులకు అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గన్నీ బ్యాగుల కొరతను తీర్చాలని, ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, అర్హులైన రైతులకు బోనస్ అందించాలని భూక్యా చందు లాల్ కోరారు. రైతుల కష్టాన్ని గుర్తించి వారిని ఆర్థిక నష్టాల నుంచి కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీకాంతాచారి ఫ్లెక్సీ తొలగింపుపై భగ్గుమన్న కాంగ్రెస్

తెలంగాణ అమరవీరుడికి అవమానం.. బీఆర్ఎస్ నేతల అహంకారానికి పరాకాష్ట

అలుగునూరు చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

పోలీసులతో వాగ్వాదం

మళ్లీ శ్రీకాంతాచారి ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంతో విరమించిన నిరసన



మానకొండూరు నవంబర్ 28 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు శ్రీకాంతాచారిని స్మరించుకుంటూ అలుగునూరులో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని బీఆర్ఎస్ నేతలు తమ పార్టీ కార్యక్రమం కోసం తొలగించడంపై కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు, తెలంగాణ ఉద్యమకారుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ఈ చర్యను తెలంగాణ అమరవీరుడికి జరిగిన అవమానంగా, బీఆర్ఎస్ నేతల అహంకారానికి పరాకాష్టగా అభివర్ణిస్తూ మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపుమేరకు శనివారం అలుగునూరు చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ



శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు తరలివచ్చి శ్రీకాంతాచారి ఫ్లెక్సీ తొలగింపును తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడి జ్ఞాపకాన్ని తొలగించే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పోలీసులతో కాంగ్రెస్ శ్రేణులకు వాగ్వాదం చోటుచేసుకుంది. అమరవీరుల త్యాగాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, వారి స్మృతులను అవమానించడం తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. శ్రీకాంతాచారి ఆత్మగౌరవాన్ని కాపాడాలని, ఆయన స్మారక ఫ్లెక్సీని తొలగించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను అవమానించే చర్యలను తెలంగాణ సమాజం సహించబోదని హెచ్చరించారు. అమరవీరుల త్యాగాలు తెలంగాణ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, వారి స్మృతులను కించపరిచే చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమరవీరుల త్యాగాలను అవమానిస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు.

ఆందోళన నేపథ్యంలో మళ్లీ శ్రీకాంతాచారి ఫ్లెక్సీని ఏర్పాటు చేయడంతో కాంగ్రెస్ శ్రేణులు తమ నిరసనను విరమించాయి.

అంతకుముందు పోలీసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలను పోలీసులను అరెస్టు చేసే పీటిసికి తరలించారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్, మానకొండూర్, గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు బండారి రమేష్, ద్యావ శ్రీనివాసరెడ్డి, బొడ్డు సునీల్, మానకొండూర్ ఏఎంసీ చైర్మన్ రేవల్లి రాజలింగం, నుస్తులాపూర్, పోరండ్ల పీఏసీఎస్ చైర్మన్లు గోపు తిరుపతి రెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షులు కంది అశోక్ రెడ్డి, బండి మల్లేశం గౌడ్, పార్టీ జిల్లా నాయకులు నందగిరి రవీంద్ర చారి, ముసుకు ఉపేందర్ రెడ్డి, కంది లక్ష్మీనారాయణ రెడ్డి, శ్రీగిరి రంగా రావు,చిన్నబోయిన రవి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుమలరెడ్డి, గూడ కొమరయ్య, కుంబాల లింగయ్య, సముద్రాల లక్ష్మణ్ కుమార్, తూర్తి అరవింద్, అట్లా అనిల్ కుమార్, పోతుగంటి శ్రీనివాస్, రావుల శ్రీనివాస్, రెడ్డి గాని రాజు, కే.లింగారెడ్డి, వేగోలపు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలకం -- పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం నవంబర్ 28 ఆర్ టీ ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి మణుగూరు మండలం విప్పల సింగారం గ్రామపంచాయతీలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన అంగన్వాడీ భవనాన్ని ఈరోజు పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సంరక్షణ అందించడంలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు, మహిళలు మరియు తల్లుల సంక్షేమానికి అంగన్వాడీ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రూ.12 లక్షల నిధులతో నిర్మించిన నూతన అంగన్వాడీ భవనం ద్వారా గ్రామంలోని చిన్నారులకు మెరుగైన వసతులు అందుబాటులోకి రావడం సంతోషకరమని, ఈ భవనాన్ని చిన్నారుల విద్యాభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, సంబంధిత అధికారులు, బూర్గంపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ తొలేం కళ్యాణి, ఆత్మా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్,





పేద ప్రజలకు వైద్య చికిత్సలో భరోసాగా ముఖ్యమంత్రి సహాయ నిధి -- రూ.14.70 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు

టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

మణుగూరు మండలానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ. 14 లక్షల 70 వేల రూపాయల విలువైన చెక్కులను పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య చికిత్స పొందలేని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన వైద్యం పొందాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, సర్పంచులు కలబోయిన మాధవరావు, మడకం క్రిష్ణ, గణేష్ రెడ్డి, జిల్లా ముఖ్య నాయకులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐదు జిల్లాల్లో ప్రశాంతంగా ముగిసిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష.. 3,289 మంది విద్యార్థుల హాజరు

చొప్పదండి మండలం, నవంబర్ 28 (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్):ఆరవ తరగతిలో ప్రవేశాల కోసం జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఐదు జిల్లాల పరిధిలో ప్రశాంతంగా ముగిసింది. కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, భూపాలపల్లి జిల్లాల్లో మొత్తం 20 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 3,888 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, వారిలో 3,289 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మిగిలిన 599 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేపట్టడంతో పరీక్ష నిర్వహణ సజావుగా సాగింది. విద్యార్థులు నిర్దిష్ట సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకుని ఉత్సాహంగా పరీక్ష రాయగా, అధికారులు, పరీక్షా సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి పరీక్షను విజయవంతంగా నిర్వహించారు. ఐదు జిల్లాల పరిధిలోని 20 కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష ముగియడం పట్ల విద్యాలయ అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రవేశ పరీక్ష నిర్వహణకు సహకరించిన జిల్లా యంత్రాంగం, సంబంధిత అధికారులు, సిబ్బందికి జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

సమాచార హక్కు చట్టం అమలుపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం....

జగిత్యాల జిల్లాలోని వారికీ నవంబర్ 27, 28 తేదీల్లో అధికారులకు శిక్షణ..



జగిత్యాల జిల్లా, నవంబర్ 28, అర్ టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్: సమాచార హక్కు చట్టం--2005 అమలు, విధివిధానాలు, ప్రభుత్వ అధికారుల బాధ్యతలపై జగిత్యాల జిల్లాలో నవంబర్ 27, 28 తేదీల్లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కరీంనగర్ లోని పాత కలెక్టరేట్ కార్యాలయ భవనంలో ఉన్న ప్రాంతీయ శిక్షణ కేంద్రం, గది నంబర్ 214లో జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి, ఇన్‌చార్జి అర్ టి ఎం తిరుపతి రావు నేతృత్వంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నవంబర్ 28న



నిర్వహించిన శిక్షణలో సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని చట్ట నిబంధనలకు అనుగుణంగా నిర్దిష్ట గడువులో అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వివరించారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాల్సిన 19 రకాల రిజిస్టర్లు, అర్ టి ఐ దరఖాస్తుల స్వీకరణ, నమోదు, సమాచారం అందించే విధానం, ఇతర శాఖలకు దరఖాస్తుల బదిలీ, మొదటి అప్పీళ్ల పరిష్కారం, ప్రజా సమాచార అధికారులు మరియు సహాయ ప్రజా సమాచార అధికారుల విధులు, బాధ్యతలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.ఈ అంశాలపై ఫ్యాకల్టీ జీ. కిషన్, సూపరింటెండెంట్ (అర్ & బి) సర్కిల్, జగిత్యాల, మరియు ఏ. సంతోష్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా వివిధ అంశాలను వివరించి శిక్షణ అందించారు. కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణ, రిజిస్టర్ల సక్రమ నిర్వహణ, సమాచారాన్ని పారదర్శకంగా అందించడం, చట్టపరమైన నిబంధనలను పాటించడం వంటి అంశాల ప్రాముఖ్యతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, నాయబ్ తహసీల్దార్లు, సూపరింటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంతో పాటు, ప్రజలకు నిర్దిష్ట సమయంలో సమాచారం అందించి సమాచార హక్కు చట్టం లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయడమే ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయ నూతన కమిటీ ఎన్నిక



భువనగిరి నవంబర్ 28 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ద యాదాద్రి భువనగిరి జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ సమావేశం భువనగిరి పట్టణంలో శనివారం ఎస్ వి హోటల్లో గౌరవ అధ్యక్షులు మహమ్మద్ అంజాత్ అలీ , అధ్యక్షులు , కొలను శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జంపాల అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల హక్కుల పరిరక్షణ గురించి మాట్లాడారు. జిల్లా నూతన కమిటీని ఎనుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షులుగా కందుల శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులుగా కుకుటపు చంద్రశేఖర్ గుప్తా , అండోజు వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి గుమ్మడేల్లి పరశురాములు, సహాయ కార్యదర్శి ఒగ్గు క్రిష్టఫర్, యేలగల కుమారస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొద్దుటూరు మల్లికార్జున్, ట్రెజరర్ గా గూడెపు దేవుని బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బెజ్జాల శ్రీనివాస్ లు, మునుగంటి బ్రహ్మచారి, వంగపల్లి అంజయ్య, ఇతర కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. నూతన కమిటీకి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులు కందుల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు , ప్రజా ప్రయోజనాల విషయంలో రాజీ పడకుండా, జిల్లాలోని అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ వినియోగదారులకు సేవలు అందిస్తామన్నారు. మాపై నమ్మకం నుంచి ఈ బాధ్యతలు కు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పాత్రలో ఒదిగిపోయి పాఠం బోధించిన తెలుగు ఉపాధ్యాయుడు.. ఇటిక్యాల గురుకులంలో వినూత్న బోధన

విద్యార్థులకు పాఠ్యాంశాలను కళ్లకు కట్టినట్లు వివరించిన మునిశేఖర్





ఇటిక్యాల (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్): పుస్తకాల్లోని పాఠ్యాంశాలను కేవలం చదివి వినిపించకుండా, వాటిలోని సన్నివేశాలను కళ్ల ముందు ఆవిష్కరిస్తూ బోధిస్తే విద్యార్థులు మరింత సులభంగా అర్థం చేసుకుంటారనే ఆలోచనతో జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గంలోని ఇటిక్యాల గురుకుల పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు నారాయణపురం కె. మునిశేఖర్ వినూత్న పద్ధతిలో బోధిస్తున్నారు. పాఠ్యాంశంలోని సన్నివేశానికి అనుగుణంగా పంచె కట్టులో, తలపై ట్రంకు పెట్టె, భుజంపై తువ్వాలు, చేతిలో వలతో తరగతి గదిలోకి ప్రవేశించి విద్యార్థులకు పాఠాన్ని కళ్లకు కట్టినట్లు వివరించారు. ఉపాధ్యాయుడు స్వయంగా పాత్రలో ఒదిగిపోయి బోధించడంతో విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాఠాన్ని అభ్యసించారు. ఈ వినూత్న బోధనా విధానం విద్యార్థుల్లో పాఠ్యాంశాల పట్ల ఆసక్తిని పెంచడంతో పాటు సృజనాత్మక ఆలోచనలకు ప్రోత్సాహాన్నిస్తోంది. తెలుగు ఉపాధ్యాయుడు మునిశేఖర్ సృజనాత్మక బోధనా విధానాన్ని నోడల్ అధికారి ఖాజా బాషా, పాఠశాల ప్రిన్సిపాల్ మమత, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు, తోటి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలోని ఉపాధ్యాయులందరూ ఇలాంటి నూతన బోధనా పద్ధతులను అనుసరిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుండటం విశేషం.

పూలే ఆశయాలను కొనసాగించాలి -- సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య

పరిగిలో మహాత్మా జ్యోతిరావు పూలే 136వ వర్ధంతి ఘనంగా నిర్వహణ



పరిగి,నియోజకవర్గం,నవంబర్ 28, (ఆర్ టి ఐ ఎక్స్ప్రెస్)న్యూస్ : మహాత్మా జ్యోతిరావు పూలే 136వ వర్ధంతిని పురస్కరించుకుని పరిగి పట్టణంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య మాట్లాడుతూ, భారతదేశంలో కులవివక్ష, అంటరానితనం, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అణగారిన వర్గాలకు విద్యా హక్కు కల్పించడంతో పాటు మహిళా విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల విద్య కోసం పాఠశాలలు స్థాపించి, ఆనాటి సామాజిక కట్టుబాట్లను ధైర్యంగా ఎదుర్కొన్నారని గుర్తుచేశారు.నేటికీ సమాజంలో కులవివక్ష, అంటరానితనం, మహిళలపై వివక్ష, పేదరికం కొనసాగుతుండడం ఆందోళనకరమని అన్నారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులు ప్రతి ఒక్కరికీ సంపూర్ణంగా అందడం లేదని పేర్కొన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక న్యాయం అందరికీ సమానంగా అందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వాలు విద్యారంగాన్ని బలోపేతం చేసి పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని, కులవివక్షకు వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలైన సమానత్వం, సామాజిక న్యాయం, విద్య, మానవత్వ విలువలను సమాజంలో బలోపేతం చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని ఎం. వెంకటయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు హబీబ్, ఎం. సత్యయ్య, మహిపాల్ రెడ్డి, సత్యయ్య, యాదగిరి, రమేష్, ఇలియాస్, హమీద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ రవికుమార్ బాధ్యతల స్వీకరణ

మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జీఆర్ఎస్వీ నాయకుడు కురువ పల్లయ్య



గద్వాల (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్): పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా, చీఫ్ వార్డెన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రవికుమార్‌ను బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు, పీయూ ఇన్‌చార్జి కురువ పల్లయ్య తన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కురువ పల్లయ్య మాట్లాడుతూ పీజీ కళాశాల సమగ్ర అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా విశ్వవిద్యాలయ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు మెరుగైన వసతి, విద్యా సౌకర్యాలు కల్పించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతల్లో డాక్టర్ రవికుమార్ మరిన్ని విజయాలు సాధిస్తూ కళాశాల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు విశేష సేవలందించాలని ఆకాంక్షించారు.

ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్సీ పాఠశాలలో ఘనంగా ఎరుపు రంగు దినోత్సవం

రంగుల ప్రపంచంలో చిన్నారుల సందడి.. ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకలు



ఎర్రవల్లి :(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్సీ పాఠశాలలో చిన్నారుల ఉత్సాహం, ఆనందోత్సాహాల మధ్య ఎరుపు రంగు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని ఎరుపు రంగు అలంకరణలతో అందంగా తీర్చిదిద్దారు. చిన్నారులు



ఎరుపు రంగు దుస్తులు ధరించి పాఠశాలకు రావడంతో ఆవరణమంతా ఎరుపు రంగు శోభతో కళకళలాడింది. కార్యక్రమంలో విద్యార్థులు ఎరుపు రంగుకు సంబంధించిన వివిధ వస్తువులను ప్రదర్శిస్తూ వాటి పేర్లు, ప్రత్యేకతలను వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ మధులిక గోవర్ధన్ రెడ్డి ఎరుపు రంగు విశిష్టత, దాని ప్రాముఖ్యతను చిన్నారులకు వివరించారు. అనంతరం చిన్నారులు ఎరుపు రంగు వస్తువులతో ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ ఎంతో ఉత్సాహంగా గడిపారు. రంగుల ద్వారా విద్యను అందించే ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో రంగుల గుర్తింపు, జ్ఞాపకశక్తి, సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు నేర్చుకునే ఆసక్తిని మరింత పెంచుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ వీర శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు పుష్పలత, మాధవి, రోజా, శిరీష, సుధారాణి, రేవతి, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రియాంక, లాలు, నరేంద్ర, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్నారుల ఆనందం, ఉత్సాహంతో పాఠశాల ప్రాంగణమంతా ఎరుపు రంగుమయంగా మారి ఈ వేడుక అందరినీ ఆకట్టుకుంది.

మహాదేవపూర్ మండలంలో ఇందిరమ్మ జీవిత బీమా నమోదు తొలి దశ పూర్తి!

ఆరు గ్రామ పంచాయతీల్లో 1,583 మందికి నమోదు.. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే లక్ష్యం



మహదేవపూర్ మండల ప్రతినిధి 28 నవంబర్ ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ మహాదేవపూర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో ఇందిరమ్మ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియలో భాగంగా తొలి దశ పూర్తయింది. మండలంలో మొత్తం 18 గ్రామ పంచాయతీలు ఉండగా, మొదటి విడతలో ఆరు గ్రామ పంచాయతీల్లో నవంబర్ 19 నుంచి నవంబర్ 28, 2026 వరకు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ పది రోజుల పాటు కొనసాగిన నమోదు ప్రక్రియలో ఆయా గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకున్నారు. గ్రామాల వారీగా నమోదైన వివరాలు ఇలా ఉన్నాయి. అన్నారం గ్రామంలో 316 మంది మద్దులపల్లి గ్రామంలో 158 మంది చంద్రుపల్లి గ్రామంలో 125 మందికన్నెపల్లి గ్రామంలో 154 మంది పలుగుల గ్రామంలో 270 మంది కాళేశ్వరం గ్రామంలో 560 మందిమొత్తంగా ఆరు గ్రామ పంచాయతీల పరిధిలో 1,583 మంది ఇందిరమ్మ జీవిత బీమా పథకంలో నమోదు చేసుకున్నారు.అయితే ఈ నమోదు ప్రక్రియలో కొన్ని కుటుంబాలకు ఆశించిన ప్రయోజనం దక్కలేదు. కొందరు 60 సంవత్సరాల వయస్సు నిండిన కారణంగా, మరికొందరు కుటుంబంలో ఒంటరిగా ఉండటం వంటి కారణాలతో పథకంలో నమోదు చేసుకోలేకపోయారు. దీంతో అర్హత ఉన్నప్పటికీ వివిధ కారణాలతో నమోదు కాని వారు ఆందోళన చెందుతున్నారు.మండలంలోని మిగిలిన 12 గ్రామ పంచాయతీల్లో కూడా తదుపరి దశలో నమోదు ప్రక్రియ చేపట్టాల్సి ఉంది. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకం ద్వారా భరోసా కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నేతన్న బీమాపై ప్రభుత్వ నిర్లక్ష్యం ఇంకెన్నాళ్లు..? ఆపదలో ఉన్న చేనేత కుటుంబాలకు భరోసా ఏదీ!

నేతన్న బీమా పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి.. పెండింగ్ పరిహారాన్ని వెంటనే చెల్లించాలి



గద్వాల (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్): చేనేత కార్మికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న నేతన్న బీమా పథకం కొనసాగింపుపై చేనేత వర్గాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ఆగస్టు 14 తర్వాత మరణించిన చేనేత కార్మికుల కుటుంబాలకు బీమా పరిహారం అందడం లేదనే ఆరోపణలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. బీమా ప్రీమియం చెల్లింపుల విషయంలో ప్రభుత్వం, బీమా సంస్థల మధ్య ఏం జరుగుతోంది? నేతన్న బీమా పథకం కొనసాగుతుందా? నిలిచిపోయిందా? అనే అంశాలపై స్పష్టత లేకపోవడంతో చేనేత కార్మికులు, వారి కుటుంబాలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే చాలీచాలని ఆదాయంతో కుటుంబాలను పోషించుకుంటూ మగ్గాలపై శ్రమిస్తున్న చేనేత కార్మికులకు నేతన్న బీమా ఒక ఆర్థిక భరోసాగా నిలుస్తోంది. కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో ఆ కుటుంబానికి బీమా పరిహారం ఎంతో అండగా ఉంటుంది. అలాంటి కీలకమైన పథకానికి సంబంధించి ప్రీమియం బకాయిల చెల్లింపులో జాప్యం జరుగుతోందనే ఆరోపణలు రావడం, మరణించిన కార్మికుల కుటుంబాలకు పరిహారం అందకపోవడం ఆందోళన కలిగించే అంశం. చేనేత కార్మికుల సంక్షేమమే లక్ష్యమని చెబుతున్న ప్రభుత్వం, వారికి అందాల్సిన బీమా భరోసాపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. నేతన్న బీమా స్థానంలో ఇందిరమ్మ బీమా వర్తిస్తుందా? రెండు పథకాల అర్హతలు ఏమిటి? ఇప్పటికే నేతన్న బీమాలో నమోదైన కార్మికుల పరిస్థితి ఏమిటి? పాత పథకం కొనసాగుతుందా? లేక కొత్తగా నమోదు చేసుకోవాలా? అనే అంశాలపై ప్రభుత్వం తక్షణమే అధికారిక ప్రకటన విడుదల చేయాలి. చేనేత కార్మికులకు కావాల్సింది కేవలం హామీలు కాదు.. ఆపద సమయంలో అండే ఆర్థిక భరోసా. బీమా ప్రీమియం బకాయిలను వెంటనే చెల్లించి నేతన్న బీమా పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి. అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి బీమా రక్షణ కల్పించడంతో పాటు ఇప్పటికే మరణించిన కార్మికుల కుటుంబాలకు పెండింగ్‌లో ఉన్న పరిహారాన్ని తక్షణమే అందించాలి. చేనేత కార్మికుల జీవితాలతో ముడిపడిన బీమా పథకంపై మౌనం వీడి వారి సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. నేతన్నల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే నేతన్న బీమా పథకాన్ని నిర్వీర్యం కాకుండా కాపాడి ప్రతి నేతన్న కుటుంబానికి భద్రత కల్పించేలా తక్షణ చర్యలు చేపట్టాలి. నేతన్నకు మగ్గమే జీవనాధారం.. ఆ కుటుంబానికి నేతన్న బీమానే ఆపదలో ఆధారం.. ఆ ఆధారాన్ని దూరం చేయకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే!

రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలి: జిల్లా సమన్వయకర్త అర్చన

తక్కువ నీటి వనరులతో అధిక దిగుబడులు సాధించాలి.. చిరుధాన్యాల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి



వడ్డేపల్లి (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్): ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు రబీ సీజన్‌లో తమ పొలాల్లో బోరుబావుల నీటి ఆధారంగా ఆరుతడి పంటలు సాగు చేయాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం జిల్లా సమన్వయకర్త అర్చన సూచించారు. శనివారం వడ్డేపల్లి మండలంలో పలువురు శాస్త్రవేత్తలతో కలిసి ఆమె పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కుసుమ, జొన్న, మొక్కజొన్న, శనగ, కంది పంటలను పరిశీలించి రైతులకు పలు సాంకేతిక సూచనలు చేశారు. జొన్న పంటను ఆశించే లద్దెపురుగు నివారణకు ఎకరాకు 80 గ్రాముల ఎమామెక్టిన్ బెంజోయేట్ వినియోగించాలని సూచించారు. కంది పంటలో కాయతొలుచు పురుగు నివారణకు లీటరు నీటికి 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. శనగ పంటలో పూత దశలో ఒక జీవనాధార నీటి తడిని అందించడం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చని వివరించారు. అనంతరం చిరుధాన్యాల సాగు ప్రోత్సాహంపై రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తక్కువ నీటి వనరులతో సాగు చేసుకునే జొన్న, కొర్ర వంటి చిరుధాన్యాల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని శాస్త్రవేత్తలు సూచించారు. జొన్న సాగులో కాండం తొలిచే పురుగు, మొవ్వు ఈగ నివారణతో పాటు సమగ్ర యాజమాన్య పద్ధతులను వివరించి రైతుల సందేహాలను నివృత్తి చేశారు. పంటల వైవిధ్యీకరణ, చిరుధాన్యాల సాగు విస్తరణ, వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అర్చన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు శ్రీరామ్, మమత, మాధురి, మండల వ్యవసాయ అధికారి రాధ, వ్యవసాయ విస్తరణ అధికారులు వినోద్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

విద్య, సమానత్వం, సామాజిక న్యాయానికి మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం: గొంగోళ్ల రంజిత్ కుమార్

తెలంగాణ రక్షణ సేన జిల్లా కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

గద్వాల (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్): విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం మహాత్మా జ్యోతిరావు



పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ రక్షణ సేన పార్టీ రాష్ట్ర నాయకుడు, గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా శనివారం గద్వాల జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బుచ్చిబాబు యాదవ్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే తన జీవితాన్ని సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమానత్వ సాధనకు అంకితం చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. కులవివక్ష, అంటరానితనం, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాటం సాగించారని తెలిపారు. మహిళలకు విద్య అందించాలనే లక్ష్యంతో తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల విద్యకు పునాదులు వేశారని గుర్తుచేశారు. విద్య ద్వారానే సమాజంలో చైతన్యం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన పూలే అణగారిన వర్గాలకు విద్యా అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం, మహిళల గౌరవం కోసం, సమానత్వ సమాజ నిర్మాణం కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పూలే చూపిన మార్గంలో నడుస్తూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు ఇంతియాజ్, ఎం.డి. సలీమ్, లవన్న, అడవి ఆంజనేయులు, జగదీష్, సుభాష్, బలిజరాజు, రామాంజి, ఆశన్న, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వార్డు సభ్యులకు మండల కమిటీలు నక్క సుధాకర్ వనపర్తి ఇన్చార్జి

చిన్నంబావి నవంబర్ 28 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్) న్యూస్–:చిన్నంబాయి మండల వార్డు సభ్యులకు అందరికీ మన మండల కమిటీ వేయడానికి అధ్యక్షులు కార్యదర్శిగా నలుగురిని ప్రకటించడం జరిగింది . అందులో టి విష్ణు అమ్మాయి పల్లి వర్కింగ్ ప్రెసిడెంట్. గూడెం శివ అధ్యక్షులుగా. కొప్పునూర్ జగదీష్ ప్రధాన కార్యదర్శిగా. ఉపాధ్యక్షులు పురేందర్ నాయుడు, ప్రకటిస్తూ చిన్నంబాయి మండల కమిటీ ఏర్పాటు చేయడానికి ఈ బాధ్యతలు ఇవ్వడం జరుగుతుంది నలుగురు కమిటీని ముందుకు నడిపించవలసిందిగా తెలియజేస్తూ త్వరగా మండల కమిటీ వేయాలని అంతవరకు బాధ్యతలు అప్పజెప్పడం జరిగింది మీరందరూ సహకరిస్తారని మనస్ఫూర్తిగా విశ్వసిస్తూ మీ నక్క సుధాకర్ వనపర్తి ఇన్చార్జి

విద్య అభివృద్ధి కోసం జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయం

జ్యోతిరావు పూలే 136వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పియు పిజి సెంటర్లో ఘనంగా నివాళులు

కొల్లాపూర్ నవంబర్ 28 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్) న్యూస్–: కొల్లాపూర్:సంఘ సంస్కర్త, మహాత్మా జ్యోతిరావు పూలే 136వ వర్ధంతి సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్ కొల్లాపూర్ ఎస్ఎఫ్ఐ,విద్యార్థుల సమక్షంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి ప్రిన్సిపల్ డాక్టర్ అశోక్ కుమార్,విద్యార్థి నేత ఎం.ఆది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ... ఆయన జీవిత చరిత్ర, సామాజిక ఉద్యమాలు, సమాజానికి



చేసిన సేవలను స్మరించుకున్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, కులవివక్ష నిర్మూలన కోసం, మహిళా విద్య అభివృద్ధి కోసం జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని విద్యార్థులు పేర్కొన్నారు. తన జీవితాన్ని సమాజంలోని అసమానతలపై పోరాటానికి అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు.ప్రతి ఒక్కరూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా వికాసం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ,అంజి,సాయి, అధ్యాపకులు డా"దేవరాజ్,డా"సంతోష్, డా"శ్యామ్,డా"వెంకటేశం,పుట్ట శ్రీనివాసులు,రమణ,డా" శిరీష, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు

EDITOR, Printed, Published and Owned by KOTLAPALLI FOUZIYAPrinted at Mis FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,SREEKANTAPURAM,HINDUPUR,SRI SATYASAI,ANANTHAUR,ANDHPRADESH- 515201.Cell7668886666Printing Press: FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,LAKSHMIPURAM,HINDUPUR,SRI SATYASAI,ANAN THAUR, ANDHPRADESH- 515201.RNI Regd No APTEL/26/A0016

మహాదేవపూర్‌లో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించిన నాయకులు



మహదేవపూర్ మండల ప్రతినిధి 28 నవంబర్ ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ మహాదేవపూర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే 136వ వర్ధంతి కార్యక్రమాన్ని జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న కుల వివక్ష, అంటరానితనం, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. మహిళా విద్య, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వామన్ రావు, అకుతోట సుధాకర్, చల్ల తిరుపతిరెడ్డి, వివిధ కుల సంఘాల నాయకులు వెంకటయ్య, కిష్టయ్య, బాబురావు, సమ్మయ్య, నరసింహస్వామి, పంతకాని సమ్మయ్య, అంబేద్కర్ మండల అధ్యక్షుడు మెరుగు లక్ష్మణ్‌తో పాటు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

బొమ్మరెడ్డిపల్లిలో 'ఇందిరా కుటుంబ జీవిత' పథకం ప్రారంభం...

ఆన్‌లైన్ నమోదుకు తరలివచ్చిన గ్రామస్తులు..



ధర్మారం, నవంబర్ 28 (ఆర్.టి.ఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్): ధర్మారం మండలం బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో 'ఇందిరా కుటుంబ జీవిత' పథకం ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పథకంలో భాగంగా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ కోసం గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఈ భీమా పథకం ప్రయోజనాలు, అర్హతల గురించి గ్రామ ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దార రాజ్‌కుమార్, ఉప సర్పంచ్ సంకరి నరసయ్య, గ్రామ కార్యదర్శి మానస రెడ్డి, సమంతల కొమురయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజల దరఖాస్తులు చెత్తబుట్టలో వేయడమే మేలు!

సమస్యలు పరిష్కరించలేని అధికారులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఎందుకు? కార్యాలయాల్లో డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయండి!

ప్రజల వినతులకు విలువ ఇవ్వని అధికారులపై ఆర్టీఐ కార్యకర్త దుర్గం శరత్ చంద్ర నిప్పులు చెరిగారు



ఆసిఫాబాద్ జిల్లా మంచిర్యాల జిల్లా నవంబర్ 28 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లోని కలెక్టర్ కార్యాలయాలు, రెవెన్యూ కార్యాలయాలు సహా వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో సామాన్య ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు సమర్పిస్తున్నప్పటికీ, వాటిని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల తీరుపై ఆర్టీఐ కార్యకర్త దుర్గం శరత్ చంద్ర తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజలు తమ భూముల సమస్యలు, రెవెన్యూ ఇబ్బందులు, ప్రభుత్వ పథకాల సమస్యలు, ఇతర వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం అధికారుల వద్దకు వస్తుంటే, వారి గోడు వినకుండా కార్యాలయాల్లో కాలక్షేపం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజల సమస్యలను పరిష్కరించాలనే బాధ్యత లేని అధికారులకు దరఖాస్తులు ఇవ్వడం కంటే ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయడమే మేలని ఘాటుగా వ్యాఖ్యానించారు. కనీసం ప్రజలు సమర్పించిన దరఖాస్తులను డస్ట్‌బిన్లలో వేస్తే తమ వినతుల పరిస్థితి ఏమిటో అర్థమవుతుందని, కానీ అధికారులకు ఇచ్చిన దరఖాస్తులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియక ప్రజలు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినప్పుడు ప్రజల సమస్యలు వినాల్సిన అధికారులు తమ గదుల్లో కూర్చొని కబుర్లతో కాలక్షేపం చేస్తూ విధులను నిర్లక్ష్యం చేస్తే ప్రజలకు న్యాయం చేసేది ఎవరు? అని నిలదీశారు. ప్రజల పన్నులతో ప్రభుత్వ ఖజానా నుంచి జీతాలు పొందుతున్న అధికారులు ప్రజల కోసమే పనిచేయాలనే కనీస బాధ్యతను గుర్తించాలని హితవు పలికారు. కలెక్టర్ కార్యాలయాల నుంచి మండల స్థాయి రెవెన్యూ కార్యాలయాల వరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజల దరఖాస్తులకు ప్రాధాన్యత కల్పించాలని, ప్రతి వినతిపై విచారణ జరిపి నిర్దిష్ట గడువులోగా పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. దరఖాస్తులను స్వీకరించి పక్కన పడేయడం, బాధితులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పించడం మానుకోవాలని హెచ్చరించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడం చేతకాకపోతే తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి ఇంటికి వెళ్లిపోవాలని, ప్రజాధనంతో జీతాలు తీసుకుంటూ విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించడం సరికాదని దుర్గం శరత్ చంద్ర తీవ్రంగా స్పందించారు. ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పాలన అందించాల్సిన బాధ్యత ప్రతి ప్రభుత్వ అధికారిపై ఉందని స్పష్టం చేశారు.

టీయూడబ్ల్యూజే--ఐజేయూ మహాసభలకు కలెక్టర్ డీపీఆర్వోలకు ఆహ్వానం



నిర్మల్ జిల్లా నవంబర్ 28 ఆర్టీఐ ఎక్స్ప్రెస్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 1న నిర్వహించనున్న జిల్లా మూడో మహాసభలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను సంఘం నాయకులు ఆహ్వానించారు. ఈ మేరకు శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మహాసభల ఆహ్వాన పత్రికను అందజేశారు.అనంతరం జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి (డీపీఆర్వో) విష్ణువర్ధన్‌ను కలిసి మహాసభలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం, జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ మహాసభలను నిర్వహిస్తున్నట్లు నాయకులు వివరించారు. మహాసభలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే--ఐజేయూ జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వేణుగోపాల్, అశోక్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్, సభ్యుడు బోజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఇండియా' కూటమికి స్టాలిన్ షాక్?!

చెన్నై: నవంబర్ 30న ప్రారంభం కానున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలకు ముందు ప్రతిపక్ష ఇండియా కూటమికి డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ ఊహించని షాక్ ఇచ్చారు. డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) బిల్లుకు మద్దతు ఇవ్వాలని స్టాలిన్ నిర్ణయించుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్లకు అంగీకరించడం వల్లే డీఎంకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న డీలిమిటేషన్ బిల్లు ముసాయిదాపై చర్చించేందుకు, శనివారం ఉదయం స్టాలిన్ తన పార్టీకి చెందిన 22 మంది లోక్‌సభ, 8మంది రాజ్యసభ ఎంపీలతో సమావేశమయ్యారు. ఈ భేటీలో బిల్లుకు మద్దతు పలికేలా పార్టీ వైఖరిని ఖరారు చేసినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల వరకు ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న డీఎంకే, ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వ ప్రతిపాదనకు మద్దతు ఇవ్వడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

కేంద్రం అంగీకరించిన డీఎంకే ప్రధాన డిమాండ్లు

డీలిమిటేషన్ ప్రక్రియ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ఉండేందుకు డీఎంకే కేంద్రం ముందు రెండు ప్రధాన డిమాండ్లను ఉంచింది.వాటిని పరిష్కరిస్తామని కేంద్రం హామీ ఇచ్చినట్లు డీఎంకే నేతలు పేర్కొంటున్నారు. లోక్‌సభ స్థానాల్లో తమిళనాడుకు ప్రస్తుతం ఉన్న 7.18 శాతం వాటాను యథాతథంగా కాపాడాలి. రాష్ట్రాల సాపేక్ష ప్రాతినిధ్య నిష్పత్తిని 2051 వరకు (మరో 25 ఏళ్ల పాటు) మార్చకుండా స్తంభింపజేయాలి. ప్రస్తుతం ప్రతిపాదించిన సవరించిన ఫార్ములా ప్రకారం, రాష్ట్రాల మధ్య ఉన్న పార్లమెంటరీ ప్రాతినిధ్య పంపిణీ నిష్పత్తిని యథాతథంగా కొనసాగిస్తారు. అదే సమయంలో, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో లోక్‌సభ, అసెంబ్లీ సీట్లను ఏకరీతిగా 50 శాతం మేర పెంచాలని ప్రతిపాదిస్తున్నారు.

21 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై హరీశ్‌రావు, జగ్గారెడ్డి

సంగారెడ్డి: కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తాజాగా ఒకే వేదికపై కలిశారు. అయితే వీరిద్దరూ కలవడం 21 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచింది. అయితే ఇది రాజకీయ వేదిక కాదు.. ఓ పెళ్లి వేదుక. అది కూడా జగ్గారెడ్డి కుమారుని పెళ్లి వేదుక. దీనికి హరీష్‌రావును జగ్గారెడ్డి ఆహ్వానించడంతో వీరి కలయిక రెండు దశాబ్దాల తర్వాత అనివార్యమైంది. జగ్గారెడ్డి కుమారుడు భరత్ సాయి రెడ్డి వివాహానికి హరీశ్ హాజరయ్యారు. భరత్ సాయి రెడ్డి- కోడలు పాలక్ పటేల్‌లను హరీశ్ ఆశీర్వదించారు. అదే సమయంలో హరీష్-జగ్గారెడ్డిలు కబుర్లు చెప్పుకుంటూ కాసేపు ఉల్లాసంగా కనిపించారు. అయితే తనకు హరీశ్‌తో ఉన్న పరిచయం, 21 ఏళ్ల తర్వాత జరిగిన కలయికపై జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ ఇద్దరి మధ్య జరిగిన సమావేశంలో ఎలాంటి రాజకీయాలు, మతలబులు లేవని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. 2004లో హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలో ఆయనతో కలిసి తన ఛాంబర్‌లో భోజనం చేసేవాడినని జగ్గారెడ్డి గుర్తుచేశారు. ఆ తర్వాత తాను కాంగ్రెస్‌లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు హరీశ్ రావును కలవలేదని తెలిపారు.

21 ఏళ్ల తర్వాత కలుసుకున్న హరీష్ రావు, జగ్గారెడ్డి

దాదాపు 21 ఏళ్ల తర్వాత తొలిసారిగా ఓ కుటుంబ కార్యక్రమంలో ఇద్దరం మళ్లీ కలుసుకున్నామని చెప్పారు. తన కుమార్తె వివాహానికి హరీశ్ రావును ఆహ్వానించలేకపోయానని, అయితే ఈ కుటుంబ వేడుకకు మాత్రం ఆయనను ఆహ్వానించానని వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని హరీశ్ రావు మిస్ కావొద్దనే ఉద్దేశంతో పిలిచినట్లు పేర్కొన్నారు.

డీలిమిటేషన్ బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు: కేటీఆర్

హైదరాబాద్: డీలిమిటేషన్ బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. దక్షిణాది రాష్ట్రాల పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గకూడదని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్ అమలుకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. తెలంగాణకు ఎలాంటి అన్యాయం జరిగినా సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన తన ఖాతాలో ట్వీట్ చేశారు. పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాలకు ప్రస్తుతం ఉన్న 24 శాతం ప్రాతినిధ్య వాటాను కాపాడాలని తాము నిరంతరం డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ప్రతిపాదిత విధానం ప్రకారం పార్లమెంట్ స్థానాలను 50 శాతం పెంచడంతో పాటు, 2051 వరకు రాష్ట్రాల మధ్య ప్రాతినిధ్య నిష్పత్తిలో మార్పులు చేయకుండా రక్షణ కల్పించాలని కోరారు. ఈ ప్రతిపాదన అమలైతే తెలంగాణలో లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఉన్న 17 నుంచి 26కు పెరుగుతాయని తెలిపారు. తెలంగాణ ప్రయోజనాలే తమకు అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, ఈ ప్రతిపాదనకు అనుకూలంగా తమ ముగ్గురు రాజ్యసభ సభ్యులు ఓటు వేయనున్నట్లు వెల్లడించారు. మహిళా రిజర్వేషన్లకు తాము ఎప్పటి నుంచో మద్దతు ఇస్తున్నామని, వాటిని అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని కేటీఆర్ స్పష్టం చేశారు.ఎ

జమ్మూ కశ్మీర్‌కు కొత్త అడ్వకేట్ జనరల్.. ఎవరీ ఫైసల్ ఖాద్రీ?

శ్రీనగర్: జమ్మూ కశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతానికి కొత్త అడ్వకేట్ జనరల్ నియమితులయ్యారు. సీనియర్ న్యాయవాది సయ్యద్ ఫైసల్ ఖాద్రీ నియామకానికి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదం తెలిపారు. దీంతో రెండేళ్లకు పైగా ఖాళీగా ఉన్న ఈ కీలక రాజ్యాంగబద్ధ పదవి భర్తీ కానుంది. 2024 అక్టోబర్‌లో అప్పటి అడ్వకేట్ జనరల్ డీసీ రైనా రాజీనామా చేసినప్పటి నుంచి ఈ పదవి ఖాళీగానే ఉంది. సయ్యద్ ఫైసల్ ఖాద్రీ జమ్మూ కశ్మీర్, లద్దాఖ్ హైకోర్టుల్లో సీనియర్ న్యాయవాదిగా పనిచేస్తున్నారు. పలు కీలక రాజ్యాంగపరమైన, సర్వీసు సంబంధిత కేసుల్లో ప్రభుత్వం, వివిధ శాఖల తరఫున వాదనలు వినిపించారు. 2020 డిసెంబర్ 3న ఆయనకు సీనియర్ అడ్వకేట్ హోదా లభించింది. 2024 అక్టోబర్‌లో అప్పటి అడ్వకేట్ జనరల్ డీసీ రైనా తన పదవికి రాజీనామా చేశారు. కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని ఎన్నికైన ప్రభుత్వం అడ్వకేట్ జనరల్ పదవిని భర్తీ చేయాలని కోరుతూ వచ్చింది. తాజాగా మనోజ్ సిన్హా ఆమోదం తెలపడంతో నియామకానికి మార్గం సుగమమైంది. త్వరలో అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నట్లు అధికారులు వెల్లడించారు. అడ్వకేట్ జనరల్‌గా సయ్యద్ ఫైసల్ ఖాద్రీ కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వానికి ప్రధాన న్యాయ సలహాదారుగా వ్యవహరిస్తారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో కీలక కేసుల విచారణ సందర్భంగా ప్రభుత్వం తరఫున ప్రాతినిధ్యం వహిస్తారు. పౌర, క్రిమినల్, రాజ్యాంగపరమైన అంశాల్లో ప్రభుత్వానికి న్యాయపరమైన సలహాలు అందిస్తారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 165 ప్రకారం రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను నియమిస్తారు. ప్రభుత్వానికి ప్రధాన న్యాయ సలహాదారుగా ఉండటంతో పాటు కోర్టుల్లో ప్రభుత్వ వాదనలు వినిపించడం ఆయన బాధ్యత. గవర్నర్ లేదా ప్రభుత్వం సూచించిన అంశాలపై న్యాయపరమైన అభిప్రాయాలు అందిస్తారు. అవసరమైనప్పుడు రాష్ట్ర శాసనసభ సమావేశాలు, కమిటీలకు హాజరై తన అభిప్రాయాలను వెల్లడించవచ్చు. అయితే అక్కడ ఓటు వేసే అధికారం ఉండదు. సయ్యద్ ఫైసల్ ఖాద్రీ కశ్మీర్ యూనివర్సిటీలో 2004లో ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. ఆయన తండ్రి ప్రొఫెసర్ అష్టల్ ఖాద్రీ కశ్మీర్ యూనివర్సిటీ న్యాయ విభాగానికి గతంలో అధిపతిగా, డీన్‌గా పనిచేశారు. క్రిమినల్ లా నిపుణుడిగా, అధ్యాపకుడిగా గుర్తింపు పొందారు. తండ్రి న్యాయరంగంలో విశేష అనుభవం కలిగిన వ్యక్తి కాగా, కుమారుడు కూడా అదే రంగంలో ఎదిగి తాజాగా జమ్మూ కశ్మీర్ అడ్వకేట్ జనరల్‌గా నియమితులయ్యారు.

కులం పేరుతో దళిత మహిళను దూషించినట్లు ఆరోపణలు

కటంగూరి రామ్ నర్సింహారెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్, మాదిగ జాగృతి సంఘం జిల్లా కన్వీనర్ పర్లపల్లి వంశీ డిమాండ్



మహదేవపూర్ మండల ప్రతినిధి నవంబర్ 28 ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఆకినపల్లి గ్రామానికి చెందిన దళిత మహిళ దూడపాక మమతను కులం పేరుతో దూషించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ పోలీస్ అధికారి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కటంగూరి రామ్ నర్సింహారెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్, మాదిగ జాగృతి సంఘం జిల్లా కన్వీనర్ పర్లపల్లి వంశీ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు చిట్యాల సీఐకి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ.. దూడపాక మమతకు ఇందిరమ్మ ఇల్లు మంజూరై నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో నవంబర్ 23న గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు నేర్పటి రాజ్‌కుమార్ ఫోన్ చేసి గ్రామపంచాయతీ వద్దకు రావాలని పిలిచినట్లు తెలిపారు. అనంతరం ఉపసర్పంచ్ మెట్టు పవన్ సూచన మేరకు సర్పంచ్ ఇంటికి వెళ్లగా, అక్కడ సర్పంచ్ కటంగూరి జ్యోతి లేకపోవడంతో ఆమె బావ కటంగూరి రామ్ నర్సింహారెడ్డి తన అనుచరులతో ఉన్నారని వివరించారు.సర్పంచ్ పిలిచారని అక్కడికి వెళ్లిన బాధిత మహిళను రామ్ నర్సింహారెడ్డి కులం పేరుతో అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా, ఇందిరమ్మ ఇల్లు ఎలా మంజూరైందని ప్రశ్నిస్తూ, ఇంటి మంజూరును రద్దు చేయిస్తానని బెదిరించినట్లు బాధితురాలు తెలిపిందని వారు పేర్కొన్నారు. మహిళను కులం పేరుతో దూషిస్తున్న సమయంలో అక్కడే ఉన్న అనుచరులు అడ్డుకోకుండా వెకిలిగా నవ్వుతూ హేళన చేశారని ఆరోపించారు.ఒక దళిత మహిళ పట్ల కుల వివక్ష చూపుతూ అవమానకరంగా మాట్లాడటం రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులకు విరుద్ధమని వారు అన్నారు. బాధిత మహిళ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసి నాలుగు రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ధర్మ సమాజ్ పార్టీ, మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు మంద రమేష్, పుల్ల అశోక్, రత్న రమేష్, మాదిగ జాగృతి సంఘం జిల్లా నాయకులు హరీష్, మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు దూడపాక రాజు, జన్నె లక్ష్మణ్, చిట్యాల మండల అధ్యక్షుడు పర్లపల్లి కుమార్, కురుకుంట్ల స్వామి, మంద ప్రవీణ్, బచ్చలి చిరంజీవి, దూడపాక రమేష్, గడ్డం రమేష్, రత్న విజయ్, దూడపాక రాజేశం, దూడపాక తిరుపతి, దూడపాక భద్రయ్య, మంద రామ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అడ్లూరిపై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదు..

అభివృద్ధిపై చర్చకు సిద్ధం.. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యాఖ్యలపై మండల కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం..

జగిత్యాల జిల్లా,ధర్మపురి, నవంబర్ 28, అర్ టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్:రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన వ్యాఖ్యలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్ మాట్లాడారు.

ఈ సందర్భంగా చిలుముల లక్ష్మణ్ మాట్లాడుతూ..

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఉద్దేశించి అవహేళనగా మాట్లాడటం ఆయన అహంకార ధోరణికి నిదర్శనమని విమర్శించారు. తాను 20 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా పనిచేశానని, లక్ష్మణ్ కుమార్ చెబితే తాము వినాలా అని మాట్లాడటం సరికాదన్నారు. అధికారం కోల్పోయినప్పటి నుంచి ప్రజా సమస్యలపై మాట్లాడకుండా, ఇప్పుడు వ్యక్తిగత విమర్శలకు దిగడం తగదన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురించి మాట్లాడే ముందు ధర్మపురి నియోజకవర్గానికి గతంలో ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితి నేడు తెలంగాణ ప్రజలందరికీ తెలుసని, గతంలో అధికారంలో ఉన్నప్పుడు చేసిన పనులపై సమాధానం చెప్పాలని అన్నారు. తమ నాయకుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఓటమి తర్వాత కూడా ప్రజలకు దూరంగా ఉండకుండా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని పేర్కొన్నారు. వ్యక్తిగత దూషణలకు దిగితే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహించబోవని హెచ్చరించారు.

అనంతరం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్ మాట్లాడుతూ..



గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి ఆశించిన స్థాయిలో నిధులు కేటాయించలేదని విమర్శించారు. ప్రస్తుతం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభించామని తెలిపారు. అభివృద్ధి ఏమిటో తెలుసుకోవాలంటే నాయకులు ధర్మపురికి వచ్చి కళ్లారా చూడాలని సూచించారు.గతంలో మూతపడిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి సంస్కృత ఆంధ్ర కళాశాలను తిరిగి ప్రారంభించిన ఘనత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వేసవికాలంలో తాగునీటి సమస్యతో మహిళలు ఖాళీ బిందెలతో రోడ్లపై ధర్నాలు చేసిన పరిస్థితులు ఉండేవని, ప్రస్తుతం ప్రతి వాడలో బోరు పంపులు, ట్యాంకర్ల ద్వారా తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ధర్మపురి పట్టణంలో సుమారు రూ.22 కోట్ల అమృత్ పథకం నిధులతో శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలో అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి , ఎల్ఓసీ నిధులు త్వరితగతిన మంజూరు చేయిస్తూ నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకాల కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు.అదేవిధంగా ధర్మపురి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయించి పనులు ప్రారంభించామని, డిగ్రీ కళాశాల తరగతులు సైతం ప్రారంభమయ్యాయని తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడి ధర్మపురికి బస్ డిపో మంజూరు చేయించేందుకు హామీ పొందామని వెల్లడించారు.మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎన్నికల్లో ఓటమి అనంతరం ప్రజల మధ్య ఉండకుండా, ఇప్పుడు రాజకీయ విమర్శలకు దిగడం సరికాదని అన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల తీర్పును గుర్తుంచుకొని మాట్లాడాలని సూచించారు.తమ నాయకుడు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తమకు నేర్పిన విధానం అభివృద్ధి పనులతోనే ప్రతిపక్షాలకు సమాధానం చెప్పడమని, వ్యక్తిగత విమర్శలకు తాము ప్రాధాన్యత ఇవ్వబోమని స్పష్టం చేశారు. అయితే మంత్రిపై వ్యక్తిగత దూషణలకు దిగితే మాత్రం సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఆర్టిఐ ఎక్స్ ప్రెస్
RNI. APTEL/2018/76797
RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com
RTI EXPRESS
తెలుగుదిన/మాసపత్రిక

కొండగట్టు అంజన్నకు వేములవాడ రాజన్న ఆలయం వారి పట్టువస్త్రాల సమర్పణ...

భక్తుల రద్దీ దృష్ట్యా ఆదివారం అంతరాలయ దర్శనం, ఆర్జిత సేవలు తాత్కాలికంగా నిలిపివేత....ఆలయ ఈఓ



జగిత్యాల జిల్లా,కొండగట్టు (మల్యాల),నవంబర్ 28: అర్ టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్:ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో చందనోత్సవాల సందర్భంగా స్వామివారి



నిజస్వరూప దర్శనాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రతి మంగళ, శనివారాల్లో వివిధ ప్రముఖ దేవస్థానాల నుంచి స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.ఇందులో భాగంగా శనివారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం తరఫున ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) రమాదేవి కొండగట్టు అంజన్నకు పట్టువస్త్రాలను సమర్పించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు, అధికారులు పూర్ణకుంభ స్వాగతంతో పట్టువస్త్రాలను స్వీకరించి, వేదమంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి అలంకరించారు.

ఆదివారం ఆర్జిత సేవలు రద్దు:

చందనోత్సవాన్ని పురస్కరించుకుని స్వామివారి నిజరూప దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని రేపు అనగా నవంబర్ 29, 2026 (ఆదివారం) రోజున ఆలయంలో అంతరాలయ దర్శనం, వాహన పూజలు మరియు ఇతర ఆర్జిత సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆలయ అధికారులు ప్రకటించారు. ఆదివారం భక్తుల సౌకర్యార్థం కేవలం ధర్మదర్శనం మరియు రూ. 100 ప్రత్యేక దర్శనం మాత్రమే అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. భక్తులు ఈ మార్పును గమనించి దేవస్థాన సిబ్బందికి సహకరించాలని అధికారులు కోరారు.

పోలీసు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు





యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట నవంబర్ 28 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అక్రమ ఇసుక రవాణా తరలింపు పై రాజాపేట పోలీస్ వారు తనిఖి లు నిర్వహించగ, నిబంధనలు ఉల్లఘించి చల్లురు గ్రామానికి చెందిన గుంటీ కరుణాకర్, మరియు పల్లెపాటి క్రాంతి అను ఇద్దరు వ్యక్తులు వారి ట్రాక్టర్ లతో నిబంధనలు కి వ్యతిరేకంగా చల్లురు గ్రామం మీదుగా ఇసుక రవాణా చేస్తుండగా రాజపేట ఎస్ ఐ, తఖియుద్దిన్ పట్టుబడి చేసి కేసు నమోదు చేసి రెండు ట్రాక్టర్ లను సీజ్ చేసినారు. ఇసుక రవాణ చేయవలసిన వారు కేవలం ప్రతి బుధవారం రోజున అన్నీ డాక్యుమెంట్స్ సమర్పించి మండల తహశీల్దార్ నుండి అనుమతి పత్రం తో సూచించిన ట్రాక్టర్ మరియు డ్రైవరు తో మాత్రమే,సూచించిన వాగు నుండి ఇసుక తీసుకోవాలని సూచించారు. నిబందనలకి విరుద్దంగా ఇసుక నిరవాణ చేసిన వారి పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి క్లైమేట్ కాన్క్లేవ్‌లో నాగేపల్లి సర్పంచ్ గుమ్మడి సమ్మయ్యకు అరుదైన అవకాశం





మంథని, నవంబర్ 28 (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): తెలంగాణ క్లైమేట్ కాన్క్లేవ్--2026లో పెద్దపల్లి జిల్లా నుంచి నాగేపల్లి గ్రామ సర్పంచ్ గుమ్మడి సమ్మయ్యకు అరుదైన అవకాశం లభించింది. హైదరాబాద్‌లోని బేగంపేట ఐటీసీ గ్రాండ్ కాకతీయ హోటల్‌లో నవంబర్ 27న నిర్వహించిన రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన జిల్లా ప్రతినిధిగా హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా కేవలం పది మంది సర్పంచులకు మాత్రమే అవకాశం కల్పించగా, అందులో సమ్మయ్యకు చోటు దక్కడం నాగేపల్లి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. వాతావరణ మార్పుల కారణంగా ఏర్పడుతున్న కరువు పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణ, నీటి వనరుల సంరక్షణ, భవిష్యత్తులో ఎదురయ్యే ప్రకృతి వైపరీత్యాలను సమర్థంగా ఎదుర్కొనే మార్గాలపై ఈ సదస్సులో చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దనసరి అనసూయ, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ సమక్షంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో గుమ్మడి సమ్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా, ముఖ్యంగా మంథని ప్రాంతంలోని గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న వర్షాభావ పరిస్థితులు, నీటి కొరత, వ్యవసాయంపై వాతావరణ మార్పుల ప్రభావం వంటి సమస్యలను వివరించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టడం, చెరువులు, కుంటల పునరుద్ధరణ, భూగర్భ జలమట్టాల పెంపు, విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడాలని సూచించారు. కరువు పరిస్థితులను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా దీర్ఘకాలిక కార్యాచరణ రూపొందించాలని కోరారు. వాతావరణ మార్పుల ప్రభావం రైతులు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ ప్రజల జీవనోపాధిపై పడకుండా ప్రభుత్వ శాఖలు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ఒక గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న గుమ్మడి సమ్మయ్యకు రాష్ట్రస్థాయి వేదికపై జిల్లా ప్రజల సమస్యలను వినిపించే అవకాశం లభించడం విశేషంగా నిలిచింది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ), డీఎల్‌పీఓ, మంథని ఎంపీడీఓ, ఎంపీఓలకు సమ్మయ్య కృతజ్ఞతలు తెలిపారు. నాగేపల్లి గ్రామం నుంచి రాష్ట్రస్థాయి సదస్సులో జిల్లా ప్రతినిధిగా పాల్గొని స్థానిక సమస్యలను ప్రముఖుల దృష్టికి తీసుకెళ్లడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి... శాఖల వారీగా సమన్వయంతో విధులు నిర్వహించాలి..

ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వొద్దు

అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్ బి.సత్యప్రసాద్



జగిత్యాల జిల్లా, నవంబర్ 28, అర్ టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్:ఈ నెల 30న రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా జగిత్యాల జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించి, వివిధ శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు.మల్యాల మండలం ముత్యంపేటలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ సందర్శన, కొడిమ్యాల మండలం నాచుపల్లిలోని జేఎన్‌టీయూలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నేపథ్యంలో ఆయా శాఖలకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.హెలిప్యాడ్‌కు సంబంధించిన కోఆర్డినేట్స్ స్పష్టంగా సిద్ధంగా ఉంచుకోవాలని, హెలికాప్టర్ ల్యాండింగ్‌కు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు, హెలిప్యాడ్ పరిసరాల్లో వాటరింగ్, భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గవర్నర్‌కు హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికే అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరు అనే వివరాలు ప్రోటోకాల్ ప్రకారం ముందుగానే స్పష్టంగా సిద్ధం చేసుకోవాలని సూచించారు.గవర్నర్ పర్యటన సందర్భంగా గెస్ట్ హౌస్ వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలను ముందుగానే ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.కొండగట్టు ఆలయం వద్ద గ్రీన్ కార్పెట్, కొబ్బరికాయలు కొట్టే ప్రదేశం, టెంట్లు తదితర ఏర్పాట్లను పక్కాగా చేయాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలోకి అనుమతించే వారి సంఖ్యను నియంత్రించాలని, అధిక సంఖ్యలో ప్రజలను అనుమతించకుండా భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.నషాముక్త్ భారత్ కార్యక్రమానికి సంబంధించిన వివరాలు, అమలు తీరు, సంబంధిత సమాచారం అధికారులకు పూర్తిగా తెలిసి ఉండాలని, గవర్నర్ అడిగే ప్రతి అంశానికి స్పష్టమైన వివరాలతో సమాధానం చెప్పే విధంగా అధికారులు ముందస్తు సన్నద్ధతతో ఉండాలని కలెక్టర్ సూచించారు.గవర్నర్, వీఐపీలకు ఏర్పాటు చేసే భోజనాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గవర్నర్ వారి మెనూ ప్రకారం ఎన్ని రకాల వంటకాలు సిద్ధం చేయాలి, వాటి నాణ్యత, తయారీ విధానం తదితర అంశాలను ముందుగానే నిర్ధారించుకోవాలని తెలిపారు. వీఐపీలకు కూడా నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం సిద్ధం చేయించాలని, భోజనాల వడ్డింపు సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా స్నాక్స్ ఏర్పాట్లు కూడా ముందుగానే పూర్తి చేసి, వాటి పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వాన పత్రికలు, ఆహ్వానించాల్సిన ప్రముఖుల జాబితా, వారి హాజరు తదితర వివరాలను స్పష్టంగా సిద్ధం చేసుకోవాలని సూచించారు. మీడియా ప్రతినిధులకు కూడా ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని, పర్యటన కవరేజీ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు సమన్వయం చేసుకోవాలని తెలిపారు.అన్ని ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆలయ పరిసరాలు, హెలిప్యాడ్, గెస్ట్ హౌస్, సమావేశ ప్రాంగణాల్లో నిరంతరం పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భద్రత, ప్రోటోకాల్, రవాణా, తాగునీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.గవర్నర్ పర్యటనకు సంబంధించిన ప్రతి అంశంపై సంబంధిత శాఖల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. గవర్నర్ పర్యటన విజయవంతంగా, ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం ప్రసూనాంబ, ఆర్డీవో మధుసూదన్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి , జిల్లా అధికారులు, పోలీసు అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచిన అధికారే కార్యాలయంలో లేరు!

భూ వివాదంపై ఆరు నెలలుగా జాప్యమా? సీఎం ప్రజావాణి ఆదేశాలకూ స్పందన కరువైందా?

ఆర్టీఐ ద్వారా తహసీల్దార్ కార్యాలయాన్ని నిలదీసిన దుర్గం శరత్ చంద్ర



కౌటాల మండలం నవంబర్ 28 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు న్యాయం చేయాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సామాన్య ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటిగర్ గ్రామానికి చెందిన భూ వివాదం వ్యవహారంలో తహసీల్దార్ కార్యాలయం పనితీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సీఎం ప్రజావాణికి ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారానికి నోచుకోకపోవడంతో దుర్గం శరత్ చంద్ర సమాచార హక్కు చట్టం--2005ను ఆశ్రయించారు.ఈ భూ వివాదంపై గత ఆగస్టు 25న సీఎం ప్రజావాణికి ఆర్.సి.నెం. జీకేయూఆర్‌బీ25082600007 ద్వారా దరఖాస్తు సమర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి హెచ్4/1224/2026, తేదీ 07.10.2026న, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి బి/1088/2026, తేదీ 14.10.2026న సంబంధిత అధికారులకు లేఖలు జారీ అయినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో కౌటాల తహసీల్దార్ కార్యాలయం మెమో నెం. బి/563/2026, తేదీ 24.10.2026 ద్వారా దుర్గం శరత్ చంద్రతో పాటు కొట్రంగి శంకర్, కొట్రంగి జోగాలను అక్టోబర్ 26న మధ్యాహ్నం 3 గంటలకు భూమికి సంబంధించిన ఆధారాలతో విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది.అయితే నోటీసులో పేర్కొన్న సమయానికి విచారణకు హాజరైనప్పటికీ తహసీల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారి అందుబాటులో లేకపోయారని దుర్గం శరత్ చంద్ర పేర్కొంటున్నారు. ప్రజలను విచారణకు పిలిచి అధికారి అందుబాటులో లేకపోవడానికి కారణాలేమిటి? విచారణ నిజంగా నిర్వహించారా? ఇతర పక్షాలు ఏయే భూ ఆధారాలు సమర్పించారు? వాటిని అధికారులు పరిశీలించారా?ీరఖాస్తుపై ఇప్పటివరకు ఏ చర్యలు తీసుకున్నారు? అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.ఈ నేపథ్యంలో సమాచార హక్కు చట్టం సెక్షన్ 6(1) కింద పది అంశాలతో కూడిన దరఖాస్తును కౌటాల మండల రెవెన్యూ కార్యాలయ ప్రజా సమాచార అధికారికి సమర్పించారు. నోటీసుల పంపిణీ రికార్డులు, కొట్రంగి శంకర్, కొట్రంగి జోగాలు సమర్పించిన భూ ఆధారాలు, విచారణ పంచనామా, ధికారుల హాజరు వివరాలు, బయోమెట్రిక్ రికార్డులు, ఫైల్ నోటింగ్స్, క్షేత్రస్థాయి పరిశీలన నివేదికలు, దరఖాస్తుపై తీసుకున్న నిర్ణయాలు, ఫైల్ పెండింగ్‌కు గల కారణాలు, బాధ్యత వహించే అధికారుల వివరాలను ధ్రువీకరించిన జిరాక్స్ ప్రతులతో ఇవ్వాలని కోరారు.అంతేకాకుండా సీఎం ప్రజావాణి, జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ నుంచి వచ్చిన ఆదేశాలపై తహసీల్దార్ కార్యాలయం తీసుకున్న చర్యలు, పంపిన నివేదికలు, తుది నిర్ణయాలకు సంబంధించిన పూర్తి రికార్డులను వెల్లడించాలని డిమాండ్ చేశారు. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4.1.సి..డి. 6.3., 7.1., 7.6..నిబంధనల ప్రకారం సమాచారాన్ని అందించాలని కోరారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న దరఖాస్తుదారుడిగా నిబంధనల ప్రకారం ఉచిత సమాచారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.నోటీసులు జారీ చేయడం మాత్రమే అధికారుల బాధ్యత కాదని, ప్రజలను విచారణకు పిలిచినప్పుడు విచారణ నిర్వహించి సమస్యకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత కూడా ఉందని దుర్గం శరత్ చంద్ర పేర్కొన్నారు. ప్రజావాణి దరఖాస్తులు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పరిష్కారం కావాలని, భూ వివాదంపై సంబంధిత అధికారులు పారదర్శకంగా వ్యవహరించి బాధ్యతను నిర్ధారించాలని ఆయన కోరారు.

జిల్లా జనరల్ ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, కలెక్టర్ అనురాగ్ జయంతి



భువనగిరి నవంబర్ 28 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్‌ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, ఆక్సిజన్ సరఫరా సదుపాయాలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను ఎమ్మెల్యేతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, పనుల ప్రస్తుత స్థితిగతులపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో మౌలిక వసతుల అభివృద్ధికి చేపడుతున్న పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమం లో భువనగిరి మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి,వైస్ చైర్మన్ మంజుల,హాస్పిటల్ సూపెరడెండెంట్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు

ఆర్టీఐ కమిషన్‌లో దరఖాస్తుదారులకు అన్యాయమేనా?

తప్పుడు సమాచారం ఇచ్చే అధికారులపై చర్యలేవీ? పెనాల్టీలు, షోకాజ్ నోటీసులు లేకుంటే ఆర్టీఐ చట్టం అమలయ్యేది ఎలా?



పి.యల్. శ్రీనివాసరావు

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం నవంబర్ 28 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ కార్యాలయంలో ఆర్టీఐ దరఖాస్తుదారులకు పూర్తిస్థాయిలో న్యాయం అందడం లేదని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఇన్‌చార్జి పి.ఎల్. శ్రీనివాస్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులు చేసుకున్న ప్రజలకు నిర్ణీత సమయంలో సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ, పలువురు ప్రజా సమాచార అధికారులు, ప్రథమ అప్పిలేట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి వ్యవహారాలపై రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.సమాచార హక్కు చట్టం కేవలం దరఖాస్తులు స్వీకరించడం, కేసుల విచారణ చేయడం వరకే పరిమితం కాకూడదని, దరఖాస్తుదారులకు వాస్తవమైన, సంపూర్ణమైన సమాచారం అందేలా కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే అధికారులపై చట్టప్రకారం బాధ్యత నిర్ణయించి, అవసరమైన చోట సమాచార హక్కు చట్టం సెక్షన్ 20 ప్రకారం జరిమానా విధించే ప్రక్రియను అమలు చేయాలని కోరారు.ఈ పరిస్థితులపై తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి, రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ పనితీరుపై సమీక్ష నిర్వహించాలని పి.ఎల్. శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. దరఖాస్తుదారులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని, విచారణల అనంతరం ఆదేశాలు అమలవుతున్నాయా లేదా అన్నది పర్యవేక్షించాలని కోరారు. ప్రజలకు పారదర్శక పాలన అందించాల్సిన బాధ్యత ఉన్న వ్యవస్థలోనే దరఖాస్తుదారులకు పూర్తిస్థాయి సమాచారం అందకపోతే సమాచార హక్కు చట్టం లక్ష్యం ఎలా నెరవేరుతుందని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా కమిషన్ అధికారులు స్పందించి ఆర్టీఐ దరఖాస్తుదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.